ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 65 పేజీలు :12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 11 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :12 ISSUE :65 PAGES :12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 11 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## ఢిల్లీలో భారీ పేలుడు...

# 10 మంది మృతి

### పలు నగరాల్లో హై అలర్ట్ ప్రకటించిన కేంద్ర హెూంశాఖ

- ఢిల్లీ ఎర్రకోట సమీపంలో భారీ పేలుడు
- కారులో సంభవించిన విస్ఫోటనంలో 10 మంది మృతి
- దేశ రాజధాని సహా ముంబై, యూపీలో హై అలర్ట్
- రంగంలోకి దిగిన ఎన్ఐఏ, దర్యాప్తునకు అమిత్ షా ఆదేశం
- ఉగ్రదాడి కోణంపై కొనసాగుతున్న అనుమానాలు
- ఉదయం ఫరీదాబాద్‌లో భారీగా పేలుడు పదార్థాల స్వాధీనం





వివరాలు 2లో..

## జగన్ ఓ ఎమ్మెల్యే మాత్రమే...

### నన్ను 'అధ్యక్షా' అనలేకే సభకు రావట్లేదు

- బయట కాదు, అసెంబ్లీలో మాట్లాడాలని జగన్‌కు అయ్యన్న సవాల్
- వైసీపీది రాక్షస పాలన అంటూ ఘాటు విమర్శ
- రాష్ట్ర ఖజానాను దోచుకున్నారని ఆరోపణ
- జీతాలు తీసుకుంటూ వైసీపీ ఎమ్మెల్యేలు సభకు రావట్లేదని ఆగ్రహం



పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత జగన్ ఇప్పుడు కేవలం ఒక ఎమ్మెల్యే మాత్రమే నని, అసెంబ్లీలో స్పీకర్‌గా ఉన్న తనను 'అధ్యక్షా' అని సంబోధించడం ఇష్టం లేకపోవడం వల్లే సభకు హాజరు కావడం లేదని ఏపీ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు. బయట

వివరాలు 2లో..

## అమరావతి-విశాఖ ఎకనామిక్ రీజియన్...

# సీఎం చంద్రబాబు కీలక సమీక్ష

- విశాఖ కేంద్రంగా భారీ ఎకనామిక్ రీజియన్
- రాష్ట్రాన్ని గ్రోత్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని చంద్రబాబు వెల్లడి
- శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకు ఈ ప్రాంతం విస్తరణ
- ఆర్థిక మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై అధికారులతో చర్చ
- సమావేశానికి హాజరైన సీఎస్, పలువురు ఉన్నతాధికారులు



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌ను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా అమరావతి-విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించారు. సోమవారం సచివాలయంలో ఆయన ఈ అంశంపై ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. విశాఖపట్నాన్ని కేంద్రంగా చేసుకుని రాష్ట్రానికి ఒక ప్రధాన గ్రోత్ హబ్ ను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది. ఈ సమీక్షలో భాగంగా శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకు ఉన్న జిల్లాలను కలుపుకొని 'సమగ్ర విశాఖ ఎకనామిక్ రీజియన్'ను ఎలా అభివృద్ధి చేయాలనే దానిపై ప్రధానంగా చర్చించారు. ఈ ప్రాంతంలోని సహజ వనరులు, మౌలిక సదుపాయాలను వినియోగించుకుంటూ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా
ఆర్థిక ప్రగతికి బాటలు వేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ లక్ష్య సాధన కోసం ఒక పటిష్టమైన 'ఎకనామిక్ మాస్టర్ ప్లాన్' రూపొందించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ ప్రణాళికలో ఆయా జిల్లాల ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, పెట్టుబడులకు అనువైన వాతావరణం కల్పించడం, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం, పర్యావరణ పరిరక్షణతో కూడిన సుస్థిరాభివృద్ధి సాధించడం వంటి కీలక అంశాలు ఉండాలని ఆయన సూచించారు.
ఈ కీలక సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్‌తో పాటు ఆర్థిక, పర్యాటక, పారిశ్రామిక, రవాణా, ఐటీ, మున్సిపల్, వ్యవసాయ, ప్రణాళికా విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వారు తమ విభాగాల పరంగా చేపట్టాల్సిన చర్యలపై ముఖ్యమంత్రికి వివరాలు అందించారు.



## మరిన్ని కేసులు... జోగి రమేశ్‌కు

# బిగుస్తున్న ఉచ్చు

- నకిలీ మద్యం కేసులో ఇప్పటికే జైల్లో ఉన్న జోగి రమేశ్
- ఆయనపై మరిన్ని కేసులు నమోదు చేసేందుకు సిద్ధమవుతున్న సీఐడీ
- అగ్రిగోల్డ్ భూముల అమ్మకాల్లో అవకతవకలపై ఆరోపణలు
- పెడన భూముల వ్యవహారంలోనూ అందిన ఫిర్యాదులు
- ఇప్పటికే బెయిల్ కోసం ప్రయత్నిస్తున్న జోగి రమేశ్

పెన్ పవర్ డెస్క్:నకిలీ మద్యం కేసులో అరెస్టయి జైల్లో ఉన్న మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్‌కు న్యాయపరమైన చిక్కులు మరింత పెరిగేలా కనిపిస్తున్నాయి. ఇప్పటికే కేసులో విచారణ ఎదుర్కొంటున్న ఆయనపై మరిన్ని కేసులు

వివరాలు 2లో..

## ధాన్యం కొనుగోలుపై మంత్రి నాదెండ్ల సమీక్ష...

# గోడౌన్లు సిద్ధం చేయాలని ఆదేశం

- రైస్ మిల్లర్లతో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్ష
- ఖరీఫ్ ధాన్యం నిల్వ కోసం గోడౌన్లు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం
- మొత్తం 34 లక్షల మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం నిల్వకు ఏర్పాట్లు
- డ్రైయర్లు ఉన్న మిల్లులకే ప్రాధాన్యత ఇవ్వాలని సూచన
- గోడౌన్ల వద్ద నిఘా కోసం ఏఐ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశం
- మిల్లర్లు 1:2 నిష్పత్తిలో బ్యాంక్ గ్యారంటీలు సమర్పించాలని స్పష్టం

వివరాలు 2లో..



## విశాఖ సదస్సుతో ఏపీకి పెట్టుబడుల వరద...

### రూ.9.8 లక్షల కోట్ల ఒప్పందాలకు రంగం సిద్ధం!

- ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు
- రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడులతో 410 ఒప్పందాలు కుదిరే అవకాశం
- ఈ సదస్సు ద్వారా రాష్ట్రంలో 7.5 లక్షల ఉద్యోగాలు వస్తాయని అంచనా
- ఏపీలో అతిపెద్ద పీసీబీ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్న సిర్మా ఎస్‌జీఎస్
- పెట్టుబడులను అడ్డుకునేందుకే జగన్ ధర్నాలకు పిలుపునిచ్చారని టీడీపీ విమర్శ
- 17 నెలల కూటమి ప్రభుత్వ కృషికి ఈ సదస్సు నిదర్శనమని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ దశ, దిశను మార్చే చారిత్రక ఘట్టానికి విశాఖపట్నం వేదిక కానుందని, గత 17 నెలలుగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ సారథ్యంలో కూటమి ప్రభుత్వం చేసిన అవిశ్రాంత కృషి ఈ నెల 14, 15 తేదీల్లో ఆవిష్కృతం కానుందని ఏపీ బయో డైవర్సిటీ

వివరాలు 2లో..

## ఇది కల్తీ కాదు... హిందువుల విశ్వాసంపై ఉద్దేశపూర్వక దాడి



- తిరుమల లడ్డూ వివాదంపై మంత్రి నారా లోకేశ్ తీవ్ర వ్యాఖ్యలు
- ఇది కల్తీ కాదని, హిందువుల విశ్వాసాలపై జరిగిన ఉద్దేశపూర్వక దాడి అని స్పష్టీకరణ
- సుప్రీంకోర్టు నియమించిన సిట్ నిజాలను వెలికితీసిందని వెల్లడి
- చట్టప్రకారం దోషులకు కఠిన శిక్ష తప్పదని హెచ్చరిక
- పవిత్రమైన విషయాలతో ఆడుకున్న వారు భారీ మూల్యం చెల్లించాలన్న లోకేశ్

వివరాలు 2లో..

## రసాయన నెయ్యిని శ్రీవారి ప్రసాదంలో ఉపయోగించి ఇంకా సమర్థించుకుంటారా?

- శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి కేసు
- టీడీపీ నేత పట్టాభి ప్రెస్ మీట్
- కీలక వివరాలు వెల్లడి
- వైవీ సుబ్బారెడ్డిపై తీవ్ర ఆరోపణలు
- రూ.251 కోట్ల భారీ కుంభకోణం జరిగిందని స్పష్టీకరణ

పెన్ పవర్ డెస్క్:ధన దాహం, కమీషన్లకు కక్కుర్తిపడి గత వైసీపీ ప్రభుత్వ పెద్దలు అత్యంత పవిత్రమైన శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని సైతం కల్తీ చేశారని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్



వివరాలు 2లో..

## కేఏ పాల్ పై సుప్రీంకోర్టు

# ఆగ్రహం



- ఏపీ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అంశంపై పిటిషన్ దాఖలు చేసిన పాల్
- పబ్లిసిటీ కోసమే పిటిషన్ వేశారంటూ ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు
- ముందుగా సంబంధిత హైకోర్టును ఆశ్రయించాలని స్పష్టం

పెన్ పవర్ డెస్క్:ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఆయన దాఖలు చేసిన ఒక పిటిషన్‌పై విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కేవలం ప్రచారం కోసమే ఇలాంటి పిటిషన్లు వేస్తున్నారంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తున్నారంటూ కేఏ పాల్ నేరుగా సుప్రీంకోర్టులో ప్రజా

వివరాలు 2లో..

## పుట్టపర్తికి ప్రధాని మోదీ రాక నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు... సీఎం చంద్రబాబు సమీక్ష

- పుట్టపర్తి సత్యసాయి శత జయంతి వేడుకలకు ప్రధాని, రాష్ట్రపతి
- ఈ నెల 19న నరేంద్ర మోదీ, 22న ద్రౌపది ముర్ము పర్యటన
- ఏర్పాట్లపై మంత్రులు, అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష
- భక్తులకు సౌకర్యాలు, భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశం
- పారిశుద్ధ్యం, వైద్య శిబిరాలపై నిర్లక్ష్యం వద్దని స్పష్టం చేసిన సీఎం
- భక్తుల కోసం 682 రైళ్లు నడుపుతున్నట్లు తెలిపిన అధికారులు




పెన్ పవర్ డెస్క్:పుట్టపర్తి శ్రీ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు ముమ్మరం చేసింది. ఈ ఉత్సవాలకు దేశ ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరుకానున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ నెల 19న ప్రధానమంత్రి, 22న రాష్ట్రపతి పుట్టపర్తి పర్యటన ఖరారైనందున భద్రతాపరమైన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలో మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) విజయానంద్, ఇతర ఉన్నతాధికారులతో సత్యసాయి శత జయంతి వేడుకల నిర్వహణపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# జోగికి దక్కని ఓదార్పు.. జగన్ ఆలోచన మారిందా?

కల్తీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్టు అయి వారం రోజులు దాటుతోంది. ఈ నెల 2న ఆయన అరెస్టు కాగా, ప్రస్తుతం నెల్లూరు సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా వ్యవహరిస్తున్నారు. 13వ తేదీవరకు ఆయన రిమాండ్ ఉంది. కోర్టు ఈ రిమాండును పొడిగిస్తుందా? లేక బెయిలు మంజూరు చేస్తుందా? అన్నది ఆ రోజు జరిగే విచారణలో తేలాల్సివుంది. బెయిలు కోసం మాజీ మంత్రి జోగి తరఫు న్యాయవాదులు న్యాయపోరాటం చేస్తున్నారు. కల్తీ మద్యం కేసులో జోగి పేరు తెరపైకి వచ్చిన నుంచి ఆయన చాలా ఆందోళన చెందారు. తన తప్పు లేదని చెప్పుకునేందుకు ఎన్నో ప్రయత్నాలు చేశారు. దేవుడిపై ఓట్టు పెట్టి, దీపాలు ఆర్పి తాను సచ్ఛీలుడిగా చెప్పుకున్నారు. కానీ, ఆయనను పోలీసులు విడిచిపెట్టలేదు. తన తప్పులేదని జోగి ఎంత గగ్గోలు పెట్టినా, ప్రభుత్వం విడిచిపెట్టలేదు. ఇక ఈ నెల 4న నెల్లూరు సెంట్రల్ జైలుకు వెళ్లిన మాజీ మంత్రి జోగికి పార్టీ నుంచి అందుతున్న సహకారంపై విస్తృత చర్చ జరుగుతోంది. కల్తీ మద్యం కేసులో జోగిని ఇరికించారని వైసీపీ ఆరోపిస్తోంది. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటి ఎదుట ఆందోళనకు దిగారనే కారణంగానే జోగిపై తప్పుడు కేసు బనాయించారని వైసీపీ విమర్శలు చేస్తోంది. అయితే కేసు ఏదైనా కోర్టు రిమాండ్ విధించడంతో జైలు పాలైన జోగిని తన పార్టీ నేతలు ఎవరూ పరామర్శించకపోవడమే చర్చకు దారితీస్తోంది. ఈ నెల 4న సెంట్రల్ జైలుకు వెళ్లిన జోగికి నెల్లూరు జిల్లాకు చెందిన ఇద్దరు నేతలు మాత్రమే కలిశారు. మాజీ మంత్రి కాకాణి, ఎమ్మెల్సీ పర్వత చంద్రశేఖరరెడ్డి మాత్రమే జోగి జైలుకు వెళుతుండగా, వచ్చి ఓదార్చారు.

కానీ, ఇంతవరకు వైసీపీకి చెందిన ఏ నేత జైలులో జోగిని కలవకపోవడానికి కారణాలేంటన్నది ఎవరికీ అంతుచిక్కడం లేదు. మాజీ ముఖ్యమంత్రి జగన్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జలతోపాటు వైసీపీ కీలక నేతలు అంతా జోగి అరెస్టును ఖండిస్తూ ప్రకటనలిచ్చారు. కానీ, ఏ ఒక్కరూ ఆయనను కలిసేందుకు నెల్లూరు వెళ్లకపోవడంపై హాట్ డిబేట్ జరుగుతోంది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వైసీపీలో చాలా మంది అరెస్టు అయ్యారు. అయితే ముఖ్యనేతలు అరెస్టు అయితే మాజీ సీఎం జగన్ వ్యక్తిగతంగా జైలుకు వెళ్లి వారిని పరామర్శించి మనోధైర్యం కల్పించేవారు. మాజీ మంత్రి కాకాణి, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని, మాజీ ఎంపీ నందిగాం సురేశ్ వంటివారు జైలులో ఉంటే మాజీ సీఎం జగన్ ఆయా జైళ్లకు వెళ్లి తన పార్టీ నేతలను ఓదార్చి వచ్చేవారు. కానీ, జోగి విషయంలో మాత్రం అధినేత ఆలోచన ఏంటి అన్నది ఇంతవరకు బయటపడలేదు.

అయితే, వైసీపీ వర్గాల సమాచారం ప్రకారం జోగి పరామర్శపై అధినేత జగన్ ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదని అంటున్నారు. ఆయనకు కొద్ది రోజుల్లో బెయిలు వచ్చే పరిస్థితి ఉందని జగన్ భావిస్తున్నారని చెబుతున్నారు. బెయిలుపై బయటకు వచ్చాక జోగి ఇంటికి వెళ్లి పరామర్శిస్తారని వైసీపీ కార్యాలయ వర్గాలు చెబుతున్నాయి. అయితేతమ నేత వారం రోజులు పైగా జైలులో ఉండటంతో డీలాపడ్డారని కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. పార్టీ నేతలు వచ్చి కలిస్తే జోగితోపాటు ఆయన కుటుంబానికి ధైర్యం వస్తుందని అంటున్నారు. కానీ, పార్టీలో ఇంతవరకు జోగి పరామర్శపై చర్చించే పరిస్థితి కనిపించడం లేదని వాపోతున్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన కీలక నేత అయిన జోగిని ఆ జిల్లాకు చెందిన నేతలు కూడా కలకపోవడంపై కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## విశాఖ సదస్సుతో ఏపీకి పెట్టుబడుల వరద... రూ.9.8 లక్షల కోట్ల ఒప్పందాలకు రంగం సిద్ధం!

- మొదటి పేజి తరువాయి

బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్ తెలిపారు. రాష్ట్రంలో దేశంలోనే అతిపెద్ద ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ (%పీజదీ%) తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఎలక్ట్రానిక్స్ దిగ్గజం 'సిర్మా ఎస్‌జీఎస్' ముందుకు రావడం శుభపరిణామమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

**చారిత్రక వేదికగా విశాఖ సదస్సు**

"కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ వారం ఒక ప్రత్యేక వారంగా నిలవనుంది. ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖలో సీఐఐ భాగస్వామ్యంతో జరగనున్న సదస్సు, రాష్ట్ర భవిష్యత్తును మార్చబోతోంది. ఇది గత జగన్ రెడ్డి ప్రభుత్వంలా అంకెల గారడీతో చేసే సమ్మిట్ కాదు. ప్రతి కంపెనీతో ముందుగానే నేరుగా చర్చించి, పూర్తి అవగాహనతో ఈ సదస్సును నిర్వహిస్తున్నాం. గత మూడు నెలలుగా మంత్రులు వివిధ దేశాల్లో పర్యటించి, దిగ్గజ పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. ముఖ్యంగా మంత్రి నారా లోకేశ్ పర్యటనలు, రోడ్‌షోలు పెట్టుబడిదారుల్లో రాష్ట్రంపై బలమైన నమ్మకాన్ని కలిగించాయి. రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, మానవ వనరుల గురించి వివరించి వారిని ఏపీకి ఆహ్వానించారు. ఆ ప్రయత్నాల ఫలితాలను ఇప్పుడు విశాఖ సదస్సులో చూడబోతున్నాం" అని విజయ్ కుమార్ వివరించారు. ఈ సదస్సు ద్వారా సుమారు రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి 410 ఒప్పందాలు కుదరనున్నాయని, తద్వారా 7.5 లక్షల మంది యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సుమారు 20 దేశాల నుంచి పారిశ్రామికవేత్తలు హాజరుకానుండటం, ఆంధ్రప్రదేశ్‌పై ప్రపంచ పెట్టుబడిదారులకు తిరిగి విశ్వాసం ఏర్పడిందనడానికి సంకేతమని అన్నారు.

"గతంలో జగన్ కూడా గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ పేరుతో డ్రామాలు ఆడారు. రూ.13 లక్షల కోట్ల ఒప్పందాలు అన్నాడు, అందులో రూ.9 లక్షల కోట్లు బినామీ ఒప్పందాలే. మిగిలినవి ఏమయ్యాయో ఎవరికీ తెలియదు. కాలేజీ విద్యార్థులకు కోట్లు వేసి, బ్రోచర్లనే ఒప్పందాలుగా చూపించారు," అని ఆయన తీవ్రంగా విమర్శించారు.

**విధ్వంసం నుంచి అభివృద్ధి వైపునకు ప్రయాణం**

"యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో మా ప్రభుత్వం పనిచేస్తోంది. విశాఖను ఐటీ, ఏఐ హబ్‌గా మారుస్తున్నాం. రాయలసీమలో గ్రీన్ ఎనర్జీ పాలసీతో కొత్త వెలుగులు నింపుతున్నాం. చంద్రబాబు దార్శనికత వల్లే కొన్ని ఉత్తరాంధ్ర జిల్లాల కన్నా రాయలసీమ జిల్లాల జీడీపీ పెరిగింది. విశాఖ, అనంతపురం, కర్నూలు, గన్నవరం వంటి ప్రాంతాలను పారిశ్రామిక కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నాం. ఇది కేవలం చంద్రబాబు, లోకేశ్ కృషి వల్లే సాధ్యమైంది" అని విజయ్ కుమార్ కొనియాడారు. రాష్ట్రానికి వస్తున్న భారీ ప్రాజెక్టుల గురించి వివరిస్తూ, "విశాఖలో టీసీఎస్ భవన నిర్మాణం పూర్తికావొచ్చింది. గూగుల్ 15 బిలియన్ డాలర్లతో ఏఐ సిటీ నిర్మించనుండగా, 1.80 లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. అనకాపల్లిలో ఆర్సెలర్ మిట్టల్, నిప్పన్ కంపెనీలు రూ.1.35 లక్షల కోట్లతో భారీ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నాయి. అమరావతిలో ఐబీఎం, టీసీఎస్ క్వాంటం వ్యాలీని నెలకొల్పనున్నాయి. అభివృద్ధిని ఒకే ప్రాంతానికి పరిమితం చేయకుండా, పెట్టుబడుల వికేంద్రీకరణతో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం" అని తెలిపారు.

**పెట్టుబడులను అడ్డుకుంటున్న జగన్**

ఈ అభివృద్ధి యజ్ఞాన్ని, సీఐఐ సదస్సును పక్కదారి పట్టించేందుకే జగన్ ఈ నెల 12న పీపీపీ విధానంపై ధర్నాకు పిలుపునిచ్చారని విజయ్ కుమార్ ఆరోపించారు. "విశ్వామిత్రుని యాగానికి మారీచులు ఆటంకం కలిగించినట్లు, రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులను అడ్డుకునేందుకు జగన్ ప్రయత్నిస్తున్నాడు. కానీ, రామలక్ష్మణుల్లా చంద్రబాబు, లోకేశ్ ఈ పెట్టుబడుల యజ్ఞాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తారు. పెట్టుబడులను ఆపడం జగన్ తరం కాదు. రాష్ట్రం ఇప్పుడే విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు అడుగులు వేస్తోంది" అని ఆయన అన్నారు.

**'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు నిదర్శనం**

సిర్మా ఎస్‌జీఎస్ టెక్నాలజీస్ రూ.1,595 కోట్లతో రాష్ట్రంలో పీసీబీ తయారీ యూనిట్ పెట్టడంపై ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఈ ప్రాజెక్టుతో 2,170 మంది స్థానిక యువతకు ఉద్యోగాలు వస్తాయి. పరిశ్రమలకు అవసరమైన అనుమతులు, మౌలిక వసతులను వేగంగా అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం. 'మాకు వేగం కావాలి, అందుకే ఏపీని ఎంచుకున్నాం' అని సిర్మా ఎండీ జేఎస్ గుజ్రాల్ చెప్పడమే మంత్రి లోకేశ్ 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నినాదానికి నిదర్శనం" అని విజయ్ కుమార్ పేర్కొన్నారు.

ఈ పెట్టుబడితో దేశీయంగా ఎలక్ట్రానిక్స్ తయారీ ఎకోసిస్టమ్ బలపడుతుందని, దిగుమతులు తగ్గుతాయని అన్నారు. చివరగా, ఇది రాష్ట్ర సమిష్టి ప్రగతికి సంబంధించిన విషయమని, వైసీపీ నేతలు కూడా ఈ సదస్సుకు సహకరించి, పెట్టుబడులపై విషం చిమ్మడం మానుకోవాలని హితవు పలికారు.

# ఢిల్లీలో భారీ పేలుడు... 10 మంది మృతి

దేశ రాజధాని ఢిల్లీ సోమవారం సాయంత్రం భారీ పేలుడుతో ఉలిక్కిపడింది. ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో పార్క్ చేసి ఉన్న కార్లలో శక్తిమంతమైన పేలుడు సంభవించింది. ఈ దుర్ఘటనలో మరణించిన వారి సంఖ్య 10కి పెరిగింది. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనతో అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేసింది. ముఖ్యంగా ఢిల్లీ, ముంబై, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో హై అలర్ట్ ప్రకటించింది.

పేలుడు సమాచారం అందిన వెంటనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. హోంమంత్రి అమిత్ షా వెంటనే ఢిల్లీ పోలీస్ కమిషనర్ సతీశ్ గొల్చా, ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) చీఫ్ తపన్ దేకాలతో ఫోన్‌లో మాట్లాడారు. అలాగే, జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఏ) డైరెక్టర్ జనరల్ సదానంద్ వసంత్‌కు ఫోన్ చేసి, వెంటనే ఎన్‌ఐఏ బృందాన్ని ఘటనా స్థలానికి పంపాలని ఆదేశించారు. గాయపడిన వారిని చికిత్స కోసం సమీపంలోని ఎల్ఎన్‌జేపీ ఆసుపత్రికి తరలించారు. ఎర్రకోట పరిసర ప్రాంతాలు అత్యంత రద్దీగా ఉండటంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది. ఘటనా స్థలానికి పలు అగ్నిమాపక శకటాలు చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చాయి. మరోవైపు, నాగ్‌పూర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం వద్ద కూడా భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇది ఉగ్రవాదుల పనేనని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నప్పటికీ, దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటన రాలేదు. అయితే, ఇదే రోజు

ఉదయం ఢిల్లీ సమీపంలోని హరియాణాలోని ఫరీదాబాద్‌లో జైషే మహ్మద్ (%జీవవీ%), అన్సార్ ఘజ్వత్-ఉల్-హింద్ ఉగ్రవాద సంస్థలతో సంబంధం ఉన్న ఓ భారీ ఉగ్రవాద ముఠాను జమ్మూకశ్మీర్ పోలీసులు ఛేదించడం గమనార్హం. ఈ దాడిలో ఏడుగురు ఉగ్రవాదులను అరెస్ట్ చేయడంతో పాటు, 2,900 కిలోల పేలుడు పదార్థాలు, ఏకే-47 రైఫిళ్లు, పిస్టళ్లు, టైమర్లు స్వాధీనం చేసుకున్నారు. బీహార్ అసెంబ్లీ రెండో దశ ఎన్నికలకు ఒక రోజు ముందు దేశ రాజధానిలో ఈ విధ్వంసం జరగడం తీవ్ర కలకలం రేపుతోంది.

# ఇది కల్తీ కాదు... హిందువుల విశ్వాసంపై ఉద్దేశపూర్వక దాడి

గత ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి వాడారన్న ఆరోపణలపై ఏపీ మంత్రి నారా లోకేశ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది కేవలం కల్తీ వ్యవహారం కాదని, హిందువుల విశ్వాసాలపై జరిగిన ఉద్దేశపూర్వక దాడి అని ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో తన అభిప్రాయాలను పంచుకున్నారు.

సుప్రీంకోర్టు నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఈ వ్యవహారంలో నిజాలను బయటపెట్టిందని లోకేశ్ తెలిపారు. "ఇది కల్తీ కాదు.. హిందువుల విశ్వాసంపై ఉద్దేశపూర్వకంగా చేసిన దాడి. మన

నమ్మకాన్ని అపవిత్రం చేసే ప్రయత్నం. ఇది భరతమాత ఆత్మపై జరిగిన నేరం" అని ఆయన అభివర్ణించారు. దోషులు ఎవరైనా చట్టం నుంచి తప్పించుకోలేరని, వారికి కఠిన శిక్ష తప్పదని హెచ్చరించారు.

పవిత్రమైన విషయాలతో చెలగాటమాడిన వారు తప్పకుండా తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందేనని లోకేశ్ స్పష్టం చేశారు. "ఎవరైతే పవిత్రతతో ఆడుకున్నారో వారు తగిన మూల్యం చెల్లించాలి... ఓం నమో వెంకటేశాయ" అని పేర్కొన్నారు.

# జగన్ ఓ ఎమ్మెల్యే మాత్రమే...

## నన్ను 'అధ్యక్షా' అనలేకే సభకు రావట్లేదు

- మొదటి పేజి తరువాయి

మీడియాతో మాట్లాడటం కాదని, దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడాలని జగన్‌కు సవాల్ విసిరారు.

సోమవారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం పెడపర్తిలో రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరిగిన యాగంలో పాల్గొన్న అనంతరం అయ్యన్నపాత్రుడు మీడియాతో మాట్లాడారు. "సాధారణ ఎమ్మెల్యేకు సభలో ఎంత సమయం ఇస్తామో, జగన్‌కు కూడా అంతే ఇస్తాం. ఆయన వచ్చి మాట్లాడాలి. కానీ స్పీకర్ స్థానంలో ఉన్న నా ముందు నిలబడి మాట్లాడే ఇష్టం లేకే ఆయన సభకు రావట్లేదు" అని అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. జగన్‌తో పాటు మిగిలిన 10 మంది వైసీపీ ఎమ్మెల్యేలు కూడా జీతాలు తీసుకుంటున్నప్పటికీ సభకు హాజరుకాకపోవడం దారుణమని విమర్శించారు.

గత ఐదేళ్ల వైసీపీ పాలనపై అయ్యన్నపాత్రుడు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పూర్వకాలంలో

రాక్షసుల నుంచి రాజ్యాన్ని కాపాడుకోవడానికి యాగాలు చేసేవారని, అలాంటి రాక్షస పాలనను గత ఐదేళ్లలో ఏపీ ప్రజలు చూశారని అన్నారు. జగన్‌కు అధికారం తెలుసు కానీ, పరిపాలన చేతకాలేదని విమర్శించారు. ఆయన మూర?పు పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి, ఖజానాను కొల్లగొట్టారని తీవ్ర ఆరోపణలు చేశారు.

ప్రజలు ఆ రాక్షస పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకే కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని అయ్యన్నపాత్రుడు తెలిపారు. అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంటే వైసీపీ నేతలు పనిగట్టుకుని వక్రీకరిస్తున్నారని ఆయన మండిపడ్డారు.

# కేఏ పాల్ పై సుప్రీంకోర్టు ఆగ్రహం

- మొదటి పేజి తరువాయి

ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు. ఈ పిటిషన్ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ముందుకు విచారణకు వచ్చింది. పిటిషన్‌ను పరిశీలించిన ధర్మాసనం, కేఏ పాల్ తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. "ఇలాంటి విషయాలపై ముందుగా సంబంధిత హైకోర్టును ఆశ్రయించాలి. అది చేయకుండా నేరుగా సుప్రీంకోర్టుకు రావడం ఏమిటి? కేవలం పబ్లిసిటీ కోసమే మీరు ఇలాంటి పిటిషన్లు వేస్తున్నారు" అంటూ ధర్మాసనం పాల్‌పై మండిపడింది. ఈ తరహా పిటిషన్లతో న్యాయవ్యవస్థ

విలువైన సమయం వృథా అవుతోందని అభిప్రాయపడింది. చట్టపరమైన మార్గాలను అనుసరించకుండా అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడం సరికాదని స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌పై విచారణ జరపడానికి నిరాకరించిన సుప్రీంకోర్టు, ముందుగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు వెళ్లాలని కేఏ పాల్‌కు సూచించింది.

# రసాయన నెయ్యిని శ్రీవారి ప్రసాదంలో ఉపయోగించి ఇంకా సమర్థించుకుంటారా?

- మొదటి పేజి తరువాయి

సంచలన ఆరోపణలు చేశారు. ప్రమాదకర రసాయనాలతో తయారు చేసిన నెయ్యిని స్వామివారి నైవేద్యంలో ఉపయోగించి మహా పాపానికి ఒడిగట్టారని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కల్తీ నెయ్యి కుంభకోణంపై కీలక వివరాలను వెల్లడించారు. వైసీపీ హయాంలో టీటీడీ ఛైర్మన్లుగా పనిచేసిన జగన్ కుటుంబ సభ్యులు శ్రీవారి సొమ్మును దోచుకోవడమే కాకుండా, ప్రసాదాన్ని కల్తీ చేసి తిరుమల పవిత్రతను దెబ్బతీశారని పట్టాభి విమర్శించారు. ఈ కల్తీ నెయ్యి వ్యవహారంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సీబీఐ ఆధ్వర్యంలో సిట్ విచారణ (క్రైమ్.నెం 470/2024) కొనసాగుతోందని ఆయన గుర్తుచేశారు. ఈ కేసులో ఏ-16గా ఉన్న సుగంధ ఆయిల్ అండ్ కెమికల్స్ సంస్థ యజమాని అజయ్ కుమార్ సుగంధ్ రిమాండ్ రిపోర్టులో విస్తుపోయే వాస్తవాలు బయటపడ్డాయని తెలిపారు.

**రూ.251 కోట్ల భారీ కుంభకోణం**

"భోలే బాబా డెయిరీ సంస్థకు అజయ్ కుమార్ అత్యంత సన్నిహితుడు. 2022-24 మధ్య కాలంలో ఈ సుగంధ కెమికల్స్ సంస్థ.. భోలే బాబా డెయిరీకి రూ.8 కోట్లకు పైగా విలువైన ప్రమాదకర రసాయనాలను సరఫరా చేసింది. ఆ రసాయనాలతో కల్తీ నెయ్యి తయారు చేసి, టీటీడీకి 68.17 లక్షల కిలోలు సరఫరా చేశారు. తద్వారా ఏకంగా రూ.251 కోట్లు దోచుకున్నారు" అని పట్టాభి వివరించారు. "హర్ష్ ఫ్రెష్ ఫుడ్స్, హర్ష్ డెయిరీ పేర్లతో, పామాయిల్‌తో తప్పుడు బిల్లులు సృష్టించి మోనోగ్లిసరైడ్, అసిటిక్ యాసిడ్ ఎస్టర్‌ల వంటి రసాయనాలతో నెయ్యి తయారు చేశారు. ఇంత దారుణానికి ఒడిగట్టి, తాము పారదర్శకంగా ఉన్నామని సిగ్గులేకుండా ఎలా చెప్పుకుంటున్నారు?" అని ఆయన నిలదీశారు.

**వైవీ సుబ్బారెడ్డిపై తీవ్ర ఆరోపణలు**

ఈ కుంభకోణంలో అప్పటి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పాత్రపై పట్టాభి తీవ్ర ఆరోపణలు చేశారు. "2022లో వైవీ సుబ్బారెడ్డి ఛైర్మన్‌గా ఉన్నప్పుడే నెయ్యిలో పామాయిల్ కలిసిందని నివేదికలు వచ్చాయి. అయినా ఎందుకు చర్యలు తీసుకోలేదు? ఈ ఏడాది మే నెలలో భోలే బాబా డెయిరీ యజమాని హైదరాబాద్‌లో సుబ్బారెడ్డిని కలిసింది వాస్తవం కాదా? చిన్న అప్పన్నను అడ్డం పెట్టుకుని రాయబేరాలు జరిపింది నిజం కాదా?" అని సూటిగా ప్రశ్నించారు. సుబ్బారెడ్డికి కమీషన్లు ముట్టడం వల్లే కల్తీ నెయ్యి అని తెలిసినా కాంట్రాక్టులు కొనసాగించారని ఆయన ఆరోపించారు. "ఈ కేసులో సుబ్బారెడ్డి పాత్ర లేకపోతే, సిట్ అధికారులు బ్యాంకు ఖాతాలు, లావాదేవీల వివరాలు ఇవ్వమని అడిగినప్పుడు ఆయన కోర్టుకు ఎందుకు వెళ్లారు?" అని పట్టాభి ప్రశ్నించారు.

**టెండర్లలోనూ అక్రమాలు**

ఎన్నికలకు ముందు టెండర్ల ప్రక్రియలోనూ భారీగా అక్రమాలు జరిగాయని పట్టాభి ఆరోపించారు. "భోలే బాబా డెయిరీ డైరెక్టర్లుగా ఉన్న విపిన్ జైన్,

పొమిల్ జైన్‌లే 'ఏఆర్ డెయిరీ' పేరుతో మరో సంస్థను నడుపుతున్నారు. , 2024 మార్చి 12న టెండర్లు పిలిచి, మే 8న ఏఆర్ డెయిరీకి అనుగుణంగా నిబంధనలు మార్చారు. మే 15న కేవలం రూ.319కే 10 లక్షల కిలోల నెయ్యి సరఫరా ఆర్డర్‌ను కట్టబెట్టారు. ఒక్క లీటరు కూడా కొనుగోలు చేయకుండానే ప్రమాదకర రసాయనాలతో చేసిన నెయ్యికి టెండర్ ఖరారు చేసింది వైసీపీ పెద్దలే" అని దుయ్యబట్టారు. కల్తీ నెయ్యిని తయారు చేసింది భోలే బాబా డైరెక్టర్లు అయితే, ఈ వ్యవహారం మొత్తం తెలిసి కూడా కమీషన్ల కోసం తెర వెనుక నడిపించింది వైసీపీ పెద్దలేనని ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలని పట్టాభి పిలుపునిచ్చారు. ఈ కల్తీ వార్త తెలిసి ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తులు తీవ్రంగా బాధపడ్డారని, వారి మనోభావాలను దెబ్బతీసిన ఈ మహా పాపాన్ని ఎవరూ క్షమించరని ఆయన అన్నారు.

## పుట్టపర్తికి ప్రధాని మోదీ రాక నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు... సీఎం చంద్రబాబు సమీక్ష

- మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని పనిచేయాలన్నారు. ప్రధాని, రాష్ట్రపతి సహా ఇతర ప్రముఖుల పర్యటనలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. ఏర్పాట్ల పర్యవేక్షణకు మంత్రుల కమిటీ క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. పుట్టపర్తి పట్టణాన్ని సుందరంగా అలంకరించాలని, పారిశుద్ధ్య నిర్వహణలో ఎక్కడా రాజీ పడొద్దని స్పష్టం చేశారు.

**భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు**

సత్యసాయి మహాసమాధి దర్శనం కోసం దేశ, విదేశాల నుంచి లక్షలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడటం అధికారుల ప్రథమ కర్తవ్యమని సీఎం అన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలు కేటాయించి, పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు రాకుండా చూడాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భక్తుల కోసం అవసరమైనన్ని ఆర్టీసీ బస్సులను అందుబాటులో ఉంచాలన్నారు. ముందుజాగ్రత్త చర్యగా వైద్య సేవలను సిద్ధం చేయాలని, పుట్టపర్తి వ్యాప్తంగా 10 వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు.

**రవాణా, ఇతర ఏర్పాట్లపై అధికారుల నివేదిక**

సీఎం ఆదేశాల మేరకు ఇప్పటికే చేపట్టిన చర్యలను అధికారులు సమావేశంలో వివరించారు. పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రత్యేకంగా 250 మంది సిబ్బందిని నియమించామని, భక్తులకు తాగునీరు, ఆహారం, మరుగుదొడ్ల వంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని, ఈ నెల 13 నుంచి డిసెంబర్ 1 వరకు 65 ప్రత్యేక రైళ్లతో సహా మొత్తం 682 రైళ్లను పుట్టపర్తికి నడుపుతున్నట్లు వివరించారు. పుట్టపర్తి రైల్వే స్టేషన్ నుంచి బస్ స్టేషన్‌కు భక్తుల సౌకర్యార్థం రోజుకు 20 బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు సవిత, సత్యకుమార్ యాదవ్, ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, సీఎస్ విజయానంద్, డీజీపీ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మరిన్ని కేసులు... జోగి రమేశ్‌కు బిగుస్తున్న ఉచ్చు

- మొదటి పేజి తరువాయి

నమోదు చేసేందుకు సీఐడీ అధికారులు రంగం సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. సంచలనం సృష్టించిన అగ్రిగోల్డ్ భూముల అమ్మకాల్లో జరిగిన అవకతవకలతో జోగి రమేశ్‌కు సంబంధం ఉన్నట్లు సీఐడీ గుర్తించినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే, ములకలచెరువు, ఇబ్రహీంపట్నంలో వెలుగు చూసిన నకిలీ మద్యం కేసులో జోగి రమేశ్ ప్రస్తుతం నెల్లూరు జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈ కేసులో బెయిల్ కోసం ఆయన ప్రయత్నిస్తున్నప్పటికీ, కోర్టు రిమాండ్ గడువును పొడిగిస్తుండటంతో ఆయనకు నిరాశే ఎదురవుతోంది. ఈ ఇబ్బందులు చాలవన్నట్లు, ఇప్పుడు భూముల వ్యవహారాలు కూడా ఆయన్ను చుట్టుముడుతున్నాయి. అగ్రిగోల్డ్ ఆస్తుల అమ్మకాల్లో అక్రమాలు జరిగాయని, దీనిలో జోగి రమేశ్ పాత్ర ఉందని సీఐడీ అధికారులు భావిస్తున్నారు. దీంతో పాటు, పెడనలో జరిగిన భూముల కొనుగోళ్లు, అమ్మకాలకు సంబంధించి కూడా ఆయనపై సీఐడీకి ఫిర్యాదులు అందినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ రెండు వ్యవహారాలపై కూడా కొత్తగా కేసులు నమోదు చేసి దర్యాప్తు చేసేందుకు సీఐడీ అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవైపు నకిలీ మద్యం కేసు, మరోవైపు భూముల అవకతవకల ఆరోపణలతో జోగి రమేశ్‌కు కష్టాలు రెట్టింపయ్యాయి.

అయితే, ఈ కేసులన్నీ రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని వైసీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. తమ నేతలను లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తూ వేధింపులకు గురిచేస్తోందని వారు మండిపడుతున్నారు.

## ధాన్యం కొనుగోలుపై మంత్రి నాదెండ్ల సమీక్ష... గోడౌన్లు సిద్ధం చేయాలని ఆదేశం

2025%-%26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు, కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) నిల్వపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ధాన్యం సేకరణ అనంతరం బియ్యాన్ని నిల్వ చేసేందుకు అవసరమైన గోడౌన్లను ముందుగానే సిద్ధం చేసుకోవాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలోని తన ఛాంబరులో రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత ఏడాది కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తూ ధాన్యం కొనుగోళ్లలో చారిత్రాత్మక విజయం సాధించిందని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో ఈ సీజన్‌లో కూడా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖకు 20 లక్షల మెట్రిక్ టన్నులు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ)కు 14 లక్షల మెట్రిక్ టన్నుల చొప్పున సీఎంఆర్ బియ్యాన్ని నిల్వ చేసేందుకు గోడౌన్లను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. అనంతరం ధాన్యం మిల్లింగ్, నిల్వ ప్రక్రియలో పారదర్శకతకు పెద్దపీట వేయాలని మంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. డ్రైయర్ల సౌకర్యం ఉన్న రైస్ మిల్లులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అక్రమాలకు తావులేకుండా ప్రతి గోడౌన్ వద్ద నిరంతర నిఘా కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, జిల్లాల వారీగా రైస్ మిల్లర్లు 1:2 నిష్పత్తిలో బ్యాంక్ గ్యారంటీలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు సుమారు 35 బ్యాంకులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి సూరిబాబు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు. సివిల్ సప్లైస్ మేనేజింగ్ డైరెక్టర్ ఢిల్లీ రావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.

# ఈనెల 12న వైసిపి ప్రజా ఉద్యమం-పోస్టర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే గణేష్

**నర్సీపట్నం, పెన్ పవర్ ( నవంబర్ 10) :**ప్రభుత్వం మెడికల్ కాలేజ్‌ను ప్రైవేటీకరణ చేసే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్‌ఆర్సిపి ఆధ్వర్యంలో ఈ నెల 12న ప్రజా ఉద్యమం నిర్వహించాలని వై.యస్.జగన్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు నర్సీపట్నం మాజీ శాసనసభ్యుడు పెట్ల ఉమా శంకర గణేష్ ఆధ్వర్యంలో ఈ ఉద్యమాన్ని చేపట్టనున్నారు.

సోమవారం ఉదయం పెదబొడ్డేపల్లి పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి ప్రజా ఉద్యమానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ పేదవాడికి వైద్య విద్యను దూరం చేసే ఈ నిర్ణయం సరికాదన్నారు. మా నాయకుడు పిలుపు మేరకు ఈనెల 12న నర్సీపట్నంలో భారీ ర్యాలీ నిర్వహిస్తామన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల సన్యాసి పాత్రుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి



రుత్తల యర్రాపాత్రుడు, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పెట్ల అప్పలనాయుడు, రాష్ట్ర అనుబంధ విభాగాల కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యులు, మహిళా విభాగం నాయకులు, జడ్పిటిసి సభ్యులు, మునిసిపల్ చైర్మన్, ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు, బూత్ కమిటీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల పదాధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.


# పెన్ పవర్

## ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం । అనకాపల్లి। అల్లూరి జిల్లా


# తెలుగు సాహిత్యం పై కృషి చేసిన ఆంధ్ర భాషోద్ధారకుడు సి.పి. బ్రౌన్



- మన మాతృభాష తెలుగును మరవద్దు
- జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్

**పాడేరు, పెన్ పవర్,నవంబర్ 10:**తెలుగు భాషా పరిశోధన మరియు గ్రంథ పరిష్కరణకు సుస్థిరమైన మార్గం వేసిన మహనీయుడు, అటువంటి వారిని ఆదర్శంగా తీసుకోని అందరూ మన మాతృభాష తెలుగును మరవద్దని మరియు తెలుగులో సంతకం అందరూ పెట్టాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అన్నారు.

చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ 227వ జయంతి సందర్భంగా సోమవారం కలెక్టరెట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి కె. పద్మలత, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ఎల్ లక్ష్మీ ప్రసాద్ తో కలసి సి.పి. బ్రౌన్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలనగావించి పూలమాల వేసి ఘనంగా నివాళులార్పించారు.

నేడు. 1798 నవంబర్ 10న కలకత్తాలో జన్మించిన బ్రౌన్, ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారిగా పనిచేస్తూనే, మాతృభూమి కాని తెలుగు భాషకు అపారమైన సేవ చేశారన్నారు.

1817లో ఈస్ట్ ఇండియా కంపెనీలో చేరిన బ్రౌన్, 1820లో కడపలో డిప్యూటీ కలెక్టరుగా పనిచేస్తున్న సమయంలో తెలుగు నేర్చుకోవడంలో ఉన్న ఇబ్బందులను గుర్తించి. తెలుగు నేర్చుకోవడానికి సరళమైన, శాస్త్రీయమైన పద్ధతి లేకపోవడం చూసి చలించిపోయారు. ఈ లోటును పూడ్చేందుకే ఆయన తన జీవితాన్ని తెలుగు పరిశోధనకు అంకితం చేశారు. ప్రాచీన తెలుగు కావ్యాలను వెలికితీసి, వాటిని పరిష్కరించి, సామాన్యులకు సైతం అర్థమయ్యేలా ప్రచురించారు, తెలుగు భాషకు ఒక స్థిరమైన, శాస్త్రీయమైన నిఘంటువు, వ్యాకరణం ఏర్పడటానికి ఆయన మార్గదర్శకత్వం వహించారన్నారు.

తెలుగు భాషాభివృద్ధికి ఆయన చేసిన సేవలు తెలుగు సాహిత్య చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయన్నారు. అటువంటి వారి అడుగుజాడల్లో మనం అడుగులు వేసి ముందుకు సాగాలని అందుకు మనమందరం ఈరోజు నుండి తప్పక తెలుగులో సంతకం చేయాలన్నారు.

ఈ జయంతి కార్యక్రమానికి వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లు వేగవంతం చేయండి






- కలెక్టర్ హరేందిర ప్రసాద్ ఆదేశాలు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 10 :.** నవంబర్ 14, 15 తేదీలలో జరగనున్న భాగస్వా మ్య సదస్సు కోసం అన్ని ఏర్పాట్లు 12వ తేదీ సాయంత్రం నాటికి పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ అధికారు లను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "ఎక్కడా సమన్వయ లోపం లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి" అని సూచించారు.

కలెక్టర్ తెలిపారు ఈ సదస్సులో భారత ఉపరాష్ట్రపతి, రాష్ట్ర గవర్నర్, ముఖ్య మంత్రి, కేంద్ర మంత్రులు పాల్గొననున్నందున అన్ని విభాగాలు పటిష్ఠమైన ఏర్పాట్లు చేయాల ని ఆదేశించారు. ప్రధాన సదస్సు 14, 15 తేదీల్లో జరగనుండగా, ముఖ్యమంత్రి 12వ తేదీ రాత్రి కే నగరానికి చేరుకుని, 13న సీఐఐ, రాష్ట్ర అధికారులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, సాయంత్రం గాలా డిన్నర్‌లో పాల్గొంటారని వివరించారు.సదస్సు నిర్వహణలో భాగంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను సజావుగా నిర్వహిం చాలి అని కలెక్టర్ సూచించారు. స్పాట్ రిజిస్ట్రేషన్ ఉండదని స్పష్టం చేస్తూ, డెలిగేట్ కిట్లను రిజిస్ట్రేషన్ సమయంలోనే అందజేయా లని సూచించారు.అతిథులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వీఐపీ, వీవీఐపీ పార్కింగ్, ఎంట్రీ, ఎగ్జిట్ ద్వారాలు స్పష్టంగా గుర్తించాలన్నారు.సదస్సు సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా, ఇంటర్నెట్ సౌకర్యం, మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని సూచించారు.

దేశ, విదేశాల నుంచి రానున్న అతిథులకు సంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శన లతో ఆత్మీయ స్వాగతం పలికేలా ఏర్పాట్లు చేయాలని ఆయన పేర్కొన్నారు. అన్ని విభా గాల అధికారులు 12వ తేదీ సాయంత్రానికే ఏర్పాట్లు పూర్తిచేసి డ్రై రన్ నిర్వహించాలి అని ఆదేశించారు.

భద్రతా అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచిస్తూ, కస్టమ్స్, ఇమ్మిగ్రేషన్, పోలీసు విభాగాల అధికారులు సమన్వయంగా పని చేయాలి అని కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో రేంజ్%-%1 డీఐజీ గోపనాథ్ జెట్టి, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, డీసీపీలు మేరీ ప్రశాంతి, మణికంఠ చందోలు, సత్తిబాబు, లతామాధురి, వెంకటరత్నం, వివిధ శాఖల అధికారులు, సీఐఐ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పెదవలస "దిగవీధి" గ్రామంలో నీటి కొరత - నేటికీ ఊట నీరే ఆధారం






**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 10:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని పెదవలస పంచాయతీకి చెందిన పెదవలస గ్రామంలోని "దిగవీధి"లో మంచి నీటి సమస్య గడచిన కొంతకాలంగా తీవ్రముగా కొనసాగుతోంది. గ్రామస్తులు కిలోమీటర్ల దూరం నడిచి తాగునీరు తెచ్చుకోవాల్సి వస్తోందని, పంచాయతీ అధికారులు సమస్యను పలు సార్లు చెప్పినా చర్యలు తీసుకోలేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామస్తులు మాట్లాడుతూ, "పేరుకే మంచినీటి ట్యాంక్ ఏర్పాటు చేశారు. కానీ నాటి నుంచి నేటి వరకు సరైన నీటి సరఫరా జరగడం లేదు. కుండీ పైకప్పు లేకుండా, అపరిశుద్ధ నీటిని త్రాగడం వల్ల రోగాలు వచ్చే ప్రమాదం ఉంది" అని వివరించారు. పొలాలు దాటుతూ గొప్పులు ఎక్కి నీరు తెచ్చుకోవడం తప్ప మరొక మార్గం లేదని పేర్కొన్నారు.గ్రామ పెద్దలు పోతురాజు మోహనరావు, గత్తున మూర్తి నాయుడు, కంకిపాటి సుబ్రహ్మణ్యం, కంకిపాటి సింహాచలం, కుర్జీ చిన్నబ్బాయి తదితరులు పంచాయతీ మరియు మండల స్థాయి అధికారులు వెంటనే గ్రామానికి స్థిరమైన మంచినీటి సరఫరా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దిగ వీధి ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# పాత ఎమ్మార్వో కూల్చాడు కొత్త ఎమ్మార్వో కట్టించాడు!





- ఎమ్మార్వోతో రూ.5 లక్షలు "డీల్" కుదిరినట్టు విశ్వసనీయ సమాచారం!
- పెందుర్తి ఎమ్మార్వోపై అవినీతి ఆరోపణలు!
- నకిలీ పట్టాతో గెడ్డలో అక్రమ నిర్మాణం!
- అన్ సెటిల్మెంట్ విలేజ్‌లో వివాదాస్పద భవనం కేసు!
- మున్సిపల్ అనుమతులు లేకుండా నిర్మాణం!
- రెవెన్యూ, జీవీఎంసీ అధికారుల నిర్లక్ష్యం!
- విజిలెన్స్, అవినీతి నిరోధక శాఖతో దర్యాప్తు జరపాలని డిమాండ్!
- దీనిపై మాట్లాడిన ఒక సామాజిక కార్యకర్త మాట్లాడుతూ..!

**పెందుర్తి, పెన్ పవర్, నవంబర్ 10** : స్థానిక పెందుర్తి మండలం, పురుషోత్తపురం అన్ సెటిల్మెంట్ విలేజ్‌లో వివాదాస్పద భవనం కేసు

స్థానికంగా పెద్ద చర్చనీయాంశంగా మారిన ఈ ఘటనలో, పాత ఎమ్మార్వో కూల్చిన భవనాన్ని కొత్త ఎమ్మార్వో మళ్లీ కట్టిస్తున్నారన్న ఆరోపణలు తెరపైకి వచ్చాయి. గ్రామ ప్రజల సమాచారం ప్రకారం, గెడ్డలో కట్టించడానికి ఎమ్మార్వోతో సుమారు రూ.5 లక్షల మేరకు "డీల్" కుదిరినట్టు విశ్వసనీయ సమాచారంగా తెలుస్తోంది.

### నకిలీ పట్టా వివాదం..

ఈ స్థలం అన్ సెటిల్‌మెంట్ విలేజ్ పరిధిలో ఉండగా, అధికారికంగా పట్టాలు ఇవ్వబడలేదని స్థానిక రికార్డులు చెబుతున్నాయి. అయితే పట్టా లేకపోయినా, నకిలీ పట్టా ఆధారంగా నిర్మాణానికి అనుమతులు ఇచ్చినట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నకిలీ పట్టాపై నోటీసులు పంపించిన తహసీల్దార్ కూడా సరైన విచారణ చేపట్టకపోవడం, అధికారులపై అనుమానాలు పెంచుతోంది.

### మున్సిపల్ అనుమతులు లేకుండా నిర్మాణం

గెడ్డలో సగం స్థలాన్ని ఆక్రమించి భవనం నిర్మాణం జరుగుతున్నప్పటికీ, దీనికి సంబంధించిన మున్సిపల్ అనుమతులు లేవని స్థానిక వర్గాలు చెబుతున్నాయి. అయినప్పటికీ, అధికారుల సన్నిహిత సహకారంతో భవనం వేగంగా నిర్మాణం పొందుతోంది. బయట సున్నాలు వేసి, లోపల వేగంగా పనులు కొనసాగిస్తున్నారని సాక్షులు చెబుతున్నారు.

### రెవెన్యూ, జీవీఎంసీ అధికారుల నిర్లక్ష్యం..

ఈ అక్రమ నిర్మాణంపై మున్సిపల్, రెవెన్యూ విభాగాలు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో ఆగ్రహాన్ని రేపుతోంది. ఆర్డీవో, తహసీల్దార్ కలిసి ఈ వ్యవహారాన్ని కప్పిపుచ్చుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

### ప్రజల డిమాండ్..

స్థానికులు ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ సత్వర విచారణ చేపట్టి, నకిలీ పట్టా జారీకి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా, అక్రమ నిర్మాణాన్ని వెంటనే ఆపి, గెడ్డ భూమిని రక్షించాలని కోరుతున్నారు.

### విజిలెన్స్, అవినీతి నిరోధక శాఖతో దర్యాప్తు జరపాలని డిమాండ్..

సంబంధిత అధికారుల చర్యల్లో అవకతవకలు ఉన్నాయన్న ఆరోపణల నేపథ్యంలో, ఈ ఘటనపై విజిలెన్స్ మరియు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ద్వారా సమగ్ర దర్యాప్తు జరపాలని ప్రజలు, సామాజిక సంస్థలు డిమాండ్ చేశాయి. సమాజంలో పారదర్శకతను కాపాడటం, అధికార దుర్వినియోగాన్ని అరికట్టడం లక్ష్యంగా ఈ దర్యాప్తు అత్యవసరమని వారు తెలిపారు. ఘటనకు సంబంధించి కొన్ని ఆధారాలు, పత్రాలు కూడా విజిలెన్స్ అధికారులకు అందజేయబడ్డాయని సమాచారం.

### దీనిపై మాట్లాడిన ఒక సామాజిక కార్యకర్త మాట్లాడుతూ..

ప్రజల నిధులు వృథా అవుతున్నాయి. కొందరు అధికారులు తమ పదవులను వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారనే అనుమానాలు ఉన్నాయి. కాబట్టి ఈ వ్యవహారంపై విజిలెన్స్ మరియు అవినీతి నిరోధక శాఖ ద్వారా నిష్పాక్షిక విచారణ జరగాలన్నారు. ఇకపై ప్రభుత్వ యంత్రాంగం ప్రజల విశ్వాసం కోల్పోకుండా ఉండాలంటే, ఇలాంటి కేసులపై వేగవంతమైన దర్యాప్తు చేసి తప్పిదులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.





# ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రజల హక్కు

* కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు అల్లూరి జిల్లా అధ్యక్షులు
* మత్స్యరాస విశ్వేశ్వర రాజు.



**పాడేరు,పెన్ పవర్,నవంబర్ 10:**పాడేరు మండలం గబ్బంగి పంచాయతీ పనస పల్లి గ్రామంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు వైసీపీ అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర లిఎంపీ డా"గుమ్మ తనూజ రాణి అరకు పార్లిమెంట్ పరిశీలకులు లిబొడ్డేడ ప్రసాద్ పాడేరు మాజీ శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అరకు మాజీ శాసన సభ్యులు చెట్టి పాల్గుణ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్లా.అనురాధ పాడేరు అరకు నియోజకవర్గాల పరిశీలకులు ఏడువాక సత్యారావు మరియు నాయకులు హాజరై సంతకాల సేకరణ చేపట్టారు,

ఈ కార్యక్రమానికి ఉద్దేశించి ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ అనాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వైద్యం విద్య పట్ల విప్లవం తీసుకొచ్చి రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు, తరువాత తండ్రి బాటలో నడుస్తూ రాష్ట్ర ప్రజలకు మంచి సేవలు అందించాలని జగన్మోహన్ రెడ్డి విద్య మెరుగైన వైద్యం ప్రజలకు ఉచిత వైద్యం అందించాలని మంచి మనసుతో మెడికల్ కాలేజీలు నిర్మిస్తే అది చూసి జగన్మోహన్ రెడ్డి కి మంచి పేరు వస్తుందని భయంతో ఈరోజు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటికరణ చెయ్యడానికి ఈ కూటమి ప్రభుత్వం చేస్తుంది, అందుకు ప్రైవేటీకరణకు అడ్డుకోవడానికి ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని సంతకాలు చేస్తున్నారని అన్నారు, ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు,స్థానిక సర్పంచ్ గొల్లోరి నీలకంఠం, ఎంపీటీసీ దూసురు సన్యాసయ్య,, జిల్లా ప్రధాన కార్యదర్శి సీదరి మంగ్లన్న దొరా,జిల్లా మహిళా అధ్యక్షురాలు కురూస పార్వతమ్మ, జిల్లా అధికార ప్రతినిధి కూడా సురేష్ కుమార్,నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు శరభ సూర్యనారాయణ, వైస్ ఎంపీపీ కుంతూరు కనకాలమ్మ

బిసర్పంచులు :వంతాల రాంబాబు, వనుగు బసవన్న దొరా, ఎంపీటీసీ లకే రామకృష్ణ పాత్రుడు,

సీనియర్ నాయకులు :ముదిలి సత్యనారాయణ, గల్లెలి లింగమూర్తి, సిరాగం దశమూర్తి, మోద బాబురావు, వంతాల నరేష్ బాబు, ధన్నేటి పలసి రాంబాబు, పాంగి రాజేష్, కోడా సుశీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గూడెం కొత్తవీధి సీఐగా బొడ్డేపల్లి సుధాకర్ నియామకం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,నవంబర్10:** అల్లూరి జిల్లా గూడెం కొత్తవీధి సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బొడ్డేపల్లి సుధాకర్‌ను నియమిస్తూ విశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్ జెట్టి సోమవారం ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటివరకు గూడెం కొత్తవీధి సీఐగా పనిచేసిన వరప్రసాద్‌ను విశాఖపట్నానికి బదిలీ చేశారు. ఆయన స్థానంలో విజయనగరం డిసిఆర్బీ సీఐగా విధులు నిర్వహిస్తున్న సుధాకర్ నియమితులయ్యారు.బొడ్డేపల్లి సుధాకర్ గతంలో పాడేరు సీఐగా కూడా విధులు నిర్వర్తించారు. గూడెం కొత్తవీధి సీఐగా బొడ్డేపల్లి సుధాకర్ బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం.

# చెర్లోపాలెంలో మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమం..

* ముఖ్య అతిథిగా హాజరైన జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సూర్యచంద్ర...




**నాతవరం, పెన్ పవర్ (నవంబర్ 10)**: మండలంలో గల చెర్లోపాలెం గ్రామంలో సోమవారం మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్,బిసి కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర హాజరై మాట్లాడారు.స్వయం సహాయక సంఘాల మహిళ ఆర్థిక స్వాలంబనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం మన డబ్బులు మన లెక్కలు అనే ప్రత్యేక యాప్ తీసుకువచ్చిందన్నారు.ఇప్పటి వరకు బ్యాంకులకు చెల్లింపులు చేస్తున్న సభ్యుల పేరిట అక్రమంగా రుణాలు పొందటం తదితర అవకతవకలు జరుగుతున్నాయని,ఇకపై అలాంటి మోసాలకు చెక్ పెట్టేలా యాప్ను తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇంటికో మహిళ పారిశ్రామిక వేత్తను తయారు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం బ్యాంక్ లింకేజీ,ముద్ర రుణాలు,పీఎం సూర్యఘర్, డిజిలక్ష్మి, పీఎం స్వయం నిధి, పీఎంఈజీపీ తదితర కార్యక్రమాల్లో భాగంగా స్వయం సహాయక సంఘాలన్ని మహిళలకు భారీగా లబ్ధిచేకూరుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీసీ తల్లిబాబు, వీఓఏ పాల్గొన్నారు.

# మాడెం గ్రామంలో జనగణన ప్రీ టెస్ట్ అమలు పరిశీలన





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్10:**అల్లూరి సీతారామరాజు జిల్లా,గూడెం కొత్తవీధి మండలం దామనాపల్లి పంచాయతీ పరిధిలోని మాడెం గ్రామంలో జనగణన ప్రీ-టెస్ట్ కార్యక్రమం అమలును తహసీల్దార్ హెచ్. అన్నాజీ రావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాన్ని సందర్శించి, జనగణన కార్యక్రమం ద్వారా లభించే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు.తహసీల్దార్ అన్నాజీ రావు మాట్లాడుతూ, "దేశ అభివృద్ధికి సరైన గణాంకాలు చాలా కీలకం. అందుకే ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి సమాచారం ఖచ్చితంగా అందించాలి" అని అన్నారు. గ్రామ ప్రజలు జనగణన సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుందేరి రామకృష్ణ, వీఆర్వో తగ్గి రామారావు, జనగణన సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 12న యూనియన్ బ్యాంక్ సిబ్బంది రక్తదాన శిబిరం..

**పాడేరు,పెన్ పవర్, నవంబర్ 10:** స్థానిక యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాడేరు బ్రాంచ్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో ఈనెల 12వ తేదీ బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బృందం విజ్ఞప్తి మేరకు తమ వంతు సేవా దృక్పథాన్ని చాటుకునేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందుకు వచ్చింది. యువకులు ఔత్సాహికులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తపు నిలువలు పెంచేందుకు విశేష కృషి చేస్తుందని అవగాహన కలిగి రక్తదానం చేసేందుకు ప్రజలు ముందుకు రావాలని కోరారు. రక్తదాతలు అపోహలు విడనాడి ఆపదలో ప్రాణాపాయంలో ఉన్న ప్రాణాన్ని రక్షించేందుకు ముందుకు రావాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు నిర్వహించేందుకు స్థానిక రెడ్ క్రాస్ సొసైటీ బృందం విస్తృత కృషి చేస్తుందని తమకు సహకరించాలని కోరారు. ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెడ్ క్రాస్ సొసైటీ బృందం సంయుక్తంగా ప్రకటనలో తెలిపారు.

# ముస్లింలు పెద్ద ఎత్తున దక్షిణ వైఎస్సార్సీపీలో చేరిక

వాసుపల్లి గణేష్‌కుమార్ చేతుల మీదుగా కండువా కప్పింపు





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 10** :విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం 30వ వార్డు ముస్లిం సమాజానికి చెందిన పలువురు యువ నాయకులు, కార్యకర్తలు సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆశీలమెట్టలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఈ నేతలకు వైఎస్సార్సీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు.ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ, ముస్లిం మైనార్టీ వర్గాల అభ్యు న్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, అందుకే ప్రజలు విశ్వసనీయ నాయకత్వం వైపే ఆకర్షితులవుతున్నారని తెలిపారు. దక్షిణ నియోజకవర్గంలో ముస్లిం సోదరులతో తనకు ఉన్న బంధం విడదీయరానిదని, ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటానని వాసుపల్లి స్పష్టం చేశారు.చేరిక సందర్భంగా కొత్తగా పార్టీలో చేరిన ముస్లిం నాయకులు వాసుపల్లికి గజమాలలు వేసి సత్కరించగా, గుర్తుగా ముస్లింల సంప్రదా య టోపీని బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదల పక్షపాతిగా, ప్రజల కోసం ఎప్పుడూ ముందుండే నాయకుడు వాసు పల్లి గణేష్‌కుమార్ అని, ఆయన మార్గదర్శక త్వంలో వైఎస్సార్సీపీకి దక్షిణ నియోజకవర్గంలో పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షు డు తాడి రవితేజ, మైనారిటీ నాయకులు గౌస్ మొహిద్దిన్, షాదాబ్, దావూద్, అజీజ్, సయ్యద్ గౌస్, సయ్యద్ సిరాజ్, సయ్యద్ హాజీ, షేక్ సిరాజ్, సయ్యద్ అబ్బు, షేక్ ఖలీల్, యూసఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# అరకు చలి ఉత్సవాలకు ఆహ్వానం



* జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్

**పాడేరు, పెన్ పవర్,నవంబర్ 10:** 2026 సంవత్సరానికి గాను అరకు చలి ఉత్సవాలను జనవరి 3 మరియు 4 తేదీలలో ఉండవచ్చని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. గత సంవత్సరం ఉత్సవాలను విజయవంతం చేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ, ఈ సంవత్సరం కూడా చలి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి జిల్లా అధికారులతో ఉత్సవాల కార్యాచరణపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులకు కీలక కార్యకలాపాలను అప్పగించారు.

మొదటి రోజు ఉత్సవాలు మారథాన్ రన్ తో ప్రారంభమవుతాయి. అనంతరం స్టాల్స్ ప్రారంభోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు, జూనియర్, సీనియర్ చిత్రలేఖన పోటీలు జరుగుతాయని, అలాగే ?రెండవ రోజు సైక్లింగ్, లేజర్ షో, ఫైర్ షో మరియు వివిధ గిరిజనుల సాంప్రదాయాలను ప్రతిబింబించే కార్నివాల్ ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. దీంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. దేశ నలుమూలల నుంచి కళాకారులను ఆహ్వానించాలని ఆదేశించారు.

రాష్ట్రంలోని వివిధ ఐటీడీఏల నుంచి స్టాల్స్ ఏర్పాటు చేసేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. సైక్లింగ్ కోసం గ్రామీణ రహదారిని కలుపుతూ, పర్యాటక గమ్యస్థానాలు ఉండేలా, ఎలాంటి ప్రమాదాలు లేకుండా జాతీయ రహదారిలో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రెండు రోజుల పాటు పర్యాటకులకు, ప్రజలకు వీలుగా ఫుడ్ స్టాల్స్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో పాడేరు ఐటిడిఏ పిఓ తిరుమణి శ్రీ పూజ, జిల్లా రెవెన్యూ అధికారి కే పద్మలత, జిల్లా పర్యాటకశాఖ అధికారి కే దాసు, గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు పరిమళ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రజా తీర్పే తుది నిర్ణయం వాసుపల్లి



**విశాఖ, దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 10** :ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం మొదలైంది. ఈ క్రమంలో దక్షిణ నియోజకవర్గం 42వ వార్డులో నిర్వహించిన "కోటి సంతకాల సేకరణ" కార్యక్ర మంలో సేకరించిన పత్రాలను వార్డు అధ్యక్షుడు బీశెట్టి ప్రసాద్ మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజ కవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్కి సోమవారం అందజేశారు.ఆశీలమెట్ట కార్యాల యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియ న్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, అధికార ప్రతి నిధి కొండా రాజీవ్ గాంధీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ చేతుల్లోకి ఇవ్వాల నే నిర్ణయం ప్రజాస్వామ్య వ్యతిరేకమని పేర్కొ న్నారు. ప్రజా అభిప్రాయాన్ని, కోటి సంతకాల రూపంలో వ్యక్తమవుతున్న తీర్పును ప్రభుత్వం గౌరవించాలి. ప్రజలు ఇచ్చిన తీర్పుకు తలవం చాల్సిందే అని ఆయన స్పష్టం చేశారు.

జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృ ద్ధి, సంక్షేమం, యువత భవిష్యత్తు కోసం బాట లు వేశారని, కానీ చంద్రబాబు ఆ విజయా లను తన ఖాతాలో వేసుకునేందుకు కుట్రపూరిత ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన విమర్శిం చారు.వార్డు సచివాలయ వ్యవస్థను కూడా నిశ్శబ్దంగా మార్చివేయడాన్ని ప్రశ్నిస్తూ, "ఇది ప్రజల హక్కుల మీద మరో దెబ్బ అని వాసుపల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు.త్వరలోనే దక్షిణ నియో జకవర్గంలోని 14 వార్డుల నుండి సేకరించిన సం తకాల పత్రాలను పార్టీ అధిష్ఠానానికి అందజేస్తా మని తెలిపారు.

ఈ కార్యక్రమంలో 41వ వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, జిల్లా బీసీ విభాగం అధ్యక్షు డు సనపల రవీంద్ర భరత్, గనగల్ల రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# సొంత ఇంటి కల నెరవేరింది కానీ అప్పు మిగిలింది..!

- ఇండ్ల నిర్మాణాలు పూర్తయినా బిల్లులు ఇంకా చెల్లించరు.
- ఆదివాసి గిరిజన సంఘం హుకుంపేట మండల కమిటీ
- పీఎం జన్మన్ ఇండ్ల బకాయిలు తక్షణమే చెల్లించాలి.!
- ప్రభుత్వం పెంచిన లక్ష రూపాయలు ఏమైనట్టు.?




**హుకుంపేట పెన్ పవర్ నవంబర్ 10.** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం పీఎం జన్మన్ బిల్లులు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో బారి ర్యాలీ ప్రదర్శన చేసారు అని గిరిజన సంఘం మండల మండల కమిటీ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. గిరిజన సంఘం కార్యాలయం నుండి స్థానిక తహసీల్దారు కార్యాలయం వరకు చేపట్టిన ర్యాలీలో,పీఎం జన్మన్ ఇండ్ల బకాయిలు తక్షణమే చెల్లించాలనీ,ప్రభుత్వం పెంచిన లక్ష రూపాయలు,మరియు ఉపాధి హామీ పథకం నుండి రావలసిన పెండింగ్ బిల్లులు ఇవ్వాలని,అర్హులైన గిరిజనులు అందరికీ గృహాలు మంజూరు చేసి వాటిని నిర్మాణ అనుమతులు జారీచేయాలని,బిల్లులు చెల్లించడంలో అధికారుల చేతివాటం విడనాడాలని పెద్దఎతున్న నినాదాలు చేశారు, తహసీల్దారు అందుబాటులో లేకపోవడంతో ఇంచార్జ్ అధికారి కృష్ణకుమారి కి మెమొరాండం అందజేశారు. అనంతరం గిరిజన సంఘం

అద్యక్ష కార్యదర్శులు తాపుల క్రిష్ణరావు పాంగి సోమన్న మీడియాతో మాట్లాడుతూ పీఎం జన్మన్ గృహల బిల్లులు చెల్లించడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారన్నారు. అని మరియు కొత్త ఇల్లు నిర్మాణం కోసం ఉన్న ఇల్లు తీసేసిన గిరిజనులు చిన్న చిన్న గుడిసెలు వేసుకొని కాలం గడుపుతిన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మొన్న కురిసిన మెంథా తుఫానులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు అని అయినా.ప్రభుత్వం లబ్ధిదారులకు బిల్లులు చెల్లించకుండా ప్రజలు ఇల్లు ఎలా కడతారని వారు ప్రశ్నించారు.

తక్షణమే పెంచిన లక్ష రూపాయలు లబ్ది దారుల ఖాతాలో జమచేయాలన్నారు.

ఉపాధి హామీ పథకం నుండి రావలసిన డబ్బు ఇప్పటికీ ఒక్క రూపాయికుడా ఇవ్వలేదన్నారు.పూర్తైన ఇళ్లకు సైతం బిల్లులు చెల్లించకడం దారుణం అన్నారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించి లబ్ధిదారులకు రావలసిన మొత్తం బకాయిలు తక్షమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.అర్హులైనవారందరికీ కొత్త ఇల్లు మంజూరు చేయాలన్నారు లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామన్నారు ఈ కార్యక్రమానికి పార్టీ మండల కార్యదర్శి వి లక్ష్మణ్ రావు గిరిజన సంఘం నాయకులు కృష్ణారావు సోమన్న, పాలకొండ పడాల్ తోపాటు వివిధ గ్రామాలకు చెందిన పీఎం జన్మన్ లబ్దిదారులు పాల్గొన్నారు.

## వసతిగృహాల్లో ఆరోగ్య కార్యకర్తలను నియమించాలి...!

### ప్రభుత్వాన్ని విన్నవించిన సర్పంచ్ దడాల్ రమేష్



**కొయ్యూరు, పెన్ పవర్ నవంబర్ 10** వసతి గృహాల్లో ఆరోగ్య కార్యకర్తలను నియమించాలని యుచీడి పాలెం సర్పంచ్ దడాల రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం చీడిపాలెం ఆశ్రమ పాఠశాలను స్థానిక సర్పంచ్ దడాల రమేష్ సందర్శించి

విద్యార్థులకు వసతిగృహంలో అందించే మెనుసక్రమంగా అందిస్తున్నారా, లేదాని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, ప్రస్తుతం వున్న టీచర్స్ క్లాసులు బాగా చెప్తున్నారా లేదా తెలుసుకుని డిజిటల్ క్లాస్లులు చెప్పే విధానం చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగేముఖ్యంగా విద్యార్థులకు ఆరోగ్యపరమైన సమస్యలు వస్తే హెచ్,మ్ వార్డెన్ లుపట్టించుకుంటారా, లేదా అనె దానిపై ఆరా తీశారు,ఆరోగ్య పరమైనఇబ్బందులు వస్తే బయట హాస్పటల్స్ కీ తీసుకువెళ్ళటాని టీచర్స్ క్లాసెస్ సమయం వెచ్చించాలిసివస్తుందని కాబట్టి ఏఎన్ఎం లేదా హెల్త్ అసిస్టెంట్స్ నియామకం జరిగేలా అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని స్టూడెంట్స్, టీచర్స్ ఆయన దృష్టికి తీసుకొని వెళ్లారు.ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ...

గతంలో ప్రతి వసతిగృహంలో ఒక్కో ఆరోగ్య కార్యకర్త ఉండేవారని, వారున్నప్పుడు విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకునేవారని తద్వారా హాస్టల్లో మరణాలు పెద్దగా ఉండేవి కాదని,

గత కొన్ని సంవత్సరాలుగా ఎక్కడ ఆరోగ్య కార్యకర్తల నియామకం జరగకపోవడం వలన మరణాల సంఖ్యపెరిగిందని, కావున గిరిజన విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని హాస్టాల్లో తక్షణమే ఆరోగ్య కార్యకర్తలను నియమించాలని అన్నారు, ఈ విషయాన్ని గతంలో తను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినట్టు గుర్తుచేశారు

అలాగే విద్యార్థులతో ముచ్చటించిన సర్పంచ్ రమేష్.... చదువుతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా చాలా అవసరమని, ఆటపాటాల్లో రాణించి ఉపాధ్యాయులకు, తల్లితండ్రులకు మంచిపేరుని తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు,

ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు మెంబర్ శ్రీను , స్కూల్ హెచ్,ఎం, కృష్ణ, వార్డెన్ ట్రైసన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కార్తీక సోమవారం వేళ భారీ అన్న సంతర్పణ



**కొయ్యూరు, పెన్ పవర్ నవంబర్ 10:** కార్తిక సోమవారం పురస్కరించుకొని శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో భారీ అన్న సంతర్పణ నిర్వహించారు. సోమవారం మండలంలోని కొయ్యూరు భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో కార్తీక సోమవారం కావటంతో వందలాది మంది భక్తులు పాల్గొని పూజలు అభిషేకాలు చేయించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వచ్చిన భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.

**ఎం.మాకవరం భారీ అన్న సంతర్పణ:**

ఎం మాకవరం నాగలింగేశ్వర స్వామి ఆలయంలో భారీ అన్న సంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులువచ్చి హెూమాలు, పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కూ స్థానిక సర్పంచ్ కోడా చిన్న తల్లి, మాజీ సర్పంచ్ కొర్రు జ్యోతి, రామ్మూర్తి, పుల్లయ్య, పొటుకూరి సన్యాసిరావు, ప్రసాద్, పెండెం శ్రీను, లోత మల్లేశ్వరరావు, రుత్తల రామకృష్ణ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తెలుగు సాహిత్య ప్రగతికి కాంతివంతమైన దిక్సూచి - సి. పి. బ్రౌన్



- ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో
- ఘనంగా 227వ జయంతి వేడుకలు

**ఎ.యు..పెన్ పవర్, నవంబర్ 10 :**తెలుగు భాషా సాహిత్యానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు, భాషోద్ధా రకుడు చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ 227వ జయంతిని ఆంధ్ర విశ్వవిద్యాలయం కళాపరిషత్ తెలుగు విభాగం ఘనంగా నిర్వహించింది. ఈ సంద ర్భంగా సిపి బ్రౌన్ చిత్రపటానికి ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎ. నరసింహరావు, తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.సభకు అధ్యక్షత వహించిన ఆచార్య జర్రా అప్పారావు మాట్లాడుతూ, “సి. పి. బ్రౌన్ తెలుగు సాహిత్యా నికి ప్రాణం పోసిన మహామేధావి. మనుచరిత్ర, వసుచరిత్ర, దశావతార చరిత్ర వంటి ఎన్నో గ్రంథాలను సేకరించి పరిరక్షించిన సాహితీ మహర్షి. పేదలకు ఉచిత విద్య, భోజన సదుపాయం కల్పించిన మానవతావాది” అని కొనియాడారు.ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎ. నరసింహరావు మాట్లాడుతూ, “తెలుగు భాషా వికాసానికి బ్రౌన్ చేసిన కృషి అనన్యసామాన్యం. వేమన పద్యాలను సేకరించి ప్రజలకు అందించిన సేవ చిరస్మరణీయం” అని పేర్కొన్నారు.అరసం ప్రధాన కార్యదర్శి ఉప్పల అప్పలరాజు మాట్లాడుతూ, తెలుగు భాషకు బ్రౌన్ చేసిన సేవలు అపూర్వం. ఆయన అనువ దించిన గ్రంథాలు తెలుగు సాహిత్యాన్ని ప్రపం చానికి పరిచయం చేశాయి. సిపి బ్రౌన్ జయం తిని ప్రతి సంవత్సరం తెలుగు పండుగలా జరుపుకోవాలి అన్నారు.ఆచార్య గజ్జా యోహాను బాబు మాట్లాడుతూ,ఒక ఆంగ్లేయుడు తెలుగు భాషా సంరక్షణకు అంతగా కృషి చేయడం విశే షం. ఆయన చేసిన కృషి తెలుగువారి చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోతుంది అన్నారు.

డాక్టర్ దామెర వెంకట సూర్యరావు మాట్లాడుతూ,19వ శతాబ్దంలో తెలుగు భాష సాహిత్యానికి ఆంగ్లేయుడు చేసిన సేవ అనన్యమైనది. మనమే నిర్లక్ష్యం చేసిన భాషను ఆయన ప్రేమతో సంరక్షించారు అన్నారు.ఆచార్య వెలమల సిమ్మన్న మాట్లాడుతూ, తెలుగు సాహిత్యంలో ప్రచండ భాస్కరుడు సి. పి. బ్రౌన్. తాళపత్ర గ్రంథాల సేకరణ, సంస్కరణ, వ్యాకరణ రచన, నిఘంటు నిర్మాణం ప్రతి రంగంలోనూ ఆయన కృషి అపారమైనది. ‘నా కృషితో తెలుగు భాషను సజీవం చేశాను’ అని చెప్పిన పరిశోధక పరమేశ్వరుడు బ్రౌన్ లేనిదే వేమన మనకు తెలియరాలేదు అన్నారు.అతను లండన్ విశ్వవిద్యాలయంలో తెలుగు ప్రొఫెసరుగా సేవలు అందించారని, భారత భూమిపుత్రుడిగా తెలుగు భాషా సేవలు చేయడం గర్వకారణమని సిమ్మన్న తెలిపారు. ప్రభుత్వం కూడా బ్రౌన్ జయంతిని అధికారికంగా జరుపుకోవడం ఆనందదాయకమని ఆయన అభినందించారు.

## భారత్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డ్స్ -2025

**కూర్మన్నపాలెం : పెన్ పవర్ ,నవంబర్ 10** విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ ఫర్ ఉమెన్ అధ్యాపకులు భారత్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డ్స్ %-% 2025 పురస్కారాన్ని అందుకున్నారు. ఈ అవార్డులను బ్రెయిన్ ఓ విజన్ సంస్థ, రిసెర్చ్ మరియు ఎడ్యుకేషన్ రంగాల్లో విశిష్టమైన సేవలు అంభారత్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డ్స్ %-% 2025” పురస్కారాన్ని అందుకున్నారు. ఈ అవార్డులను బ్రెయిన్ ఓ విజన్ సంస్థ, రిసెర్చ్ మరియు ఎడ్యుకేషన్ రంగాల్లో విశిష్టమైన సేవలుదించినందుకు ప్రదానం చేసింది.

ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును డా. ఎం. సిరిషా రాణి,డా. దాసరి మనేంద్ర సాయి,డా. పి. విజయ భారతి,స్వర్ణలత కంద్రేగుల,శ్రీ నేతాజీ గండి అందుకున్నారు .

ఈ అవార్డులు విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్‌కి గర్వకారణమని, విద్యా మరియు పరిశోధన రంగాల్లో అధ్యాపకుల కృషి ప్రతిష్ఠను మరింతగా పెంచిందని ఇన్స్టిట్యూట్ మేనేజ్‌మెంట్ మరియు ప్రిన్సిపాల్ పేర్కొంటూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.




## శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవాలయంలో నిత్య అన్న ప్రసాదం





**గాజువాక: పెన్ పవర్ ,నవంబర్ 10** జీవీఎంసీ పరిధి 64వ వార్డు గంగవరం గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవాలయంలో రోజు నుండి 41 రోజు వరకు అయ్యప్ప స్వామి, భవాని మాల ధారణ, హనుమాన్ మాల దారణ, శివమాల ధారణ మాలధరణ చేసిన భక్తులకు అందరికీ నిత్య అన్నప్రసాద కార్యక్రమము ఆలయ కమిటీ వారు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 64వ వార్డు వైసీపీ నాయకులు ధర్మాల శ్రీనివాసరావు, మాజీ వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు మెంబర్ వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ దొడ్డి రమణ చేతుల మీదుగా అన్న సమారాధన ను ప్రారంభించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ హరిహర సుతుడు అయ్యప్ప స్వామి దీక్షలో ఎంతో ప్రాముఖ్యత ఉన్నదని కొనియాడారు. గత ఐదు సంవత్సరాల నుండి అయ్యప్ప స్వామికి గంగవరం గ్రామంలో నిత్య పూజలు నిర్వహిస్తున్న ఆలయ కమిటీ వారిని అభినందించారు. ప్రతి సంవత్సరం కార్తీకమాసం లో మాల ధారణ చేస్తున్న ప్రతిభక్తులకు దీక్ష ముగించే వరకు అన్న సమారాధనను భక్తలకు ఏ అసౌక్య కలగకుండా ఆలయ కమిటీ వారు చూసుకుంటున్నారని అన్నారు. ఈరోజు అన్న ప్రసాదము మెరుగు ధనరాజు (లేటు) మెరుగు నూకాలమ్మ దంపతుల వారి ఆర్థిక సహాయం తో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిప్పల అప్పలరాజు గురు స్వామి, వాకడ ధనరాజు, ఎరిపల్లి పైడిరాజు, గరికిన ధనరాజు, కోవిరి బాపనయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యా వైద్యం రక్షణకై - ప్రజా ర్యాలీకి సిద్ధం అవ్వండి!

- వాసుపల్లి గణేష్ కుమార్ పిలుపు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 10 :**రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ 12న జరగనున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేక ప్రజా ర్యాలీను ఘనవిజయవంతం చేయాలని దక్షిణ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పిలుపునిచ్చారు.ఆశీలమెట్టలో సోమవారం ఉదయం జరిగిన దక్షిణ వైఎస్సార్సీ పీ సమన్వయ కమిటీ సమావేశంలో వాసుపల్లి మాట్లాడారు. ప్రజా వైద్యం ప్రజల కనీస హక్కు అని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల ఉద్యమం ప్రజల ఆవేదనకు ప్రతిరూ పమని తెలిపారు.అత్యధిక జనసమీకరణతో ర్యాలీని విజయవంతం చేసి ప్రజల స్వరాన్ని ప్రభుత్వానికి వినిపిద్దాం. విద్యా, వైద్య రంగా లను ప్రైవేటు స్వార్థాలకు వదిలేయకుండా కాపాడటం మన అందరి బాధ్యత అని వాసు పల్లి గణేష్ కుమార్ పిలుపునిచ్చారు.విద్య, వైద్యం రంగాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రాత్మక మార్పులు తీసుకువచ్చిందని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పేదలకు కార్పొరేట్ స్థాయి సేవలు అందించగలిగిన ఏకైక ప్రభుత్వం ఇదేనని ఆయన పేర్కొన్నారు. 2019 నుంచి 2024 వరకు రాష్ట్ర ప్రజా వైద్య చరిత్రలో సువర్ణ యుగం. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆ వ్యవస్థను పూర్తిగా దెబ్బతీస్తోంది. ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన వారు వారి హక్కులపైనే దాడి చేస్తున్నారు,” అని ఆయన మండిపడ్డారు.

ప్రజల పక్షాన పోరాటానికి సిద్ధం కావాలని ప్రతి కార్యకర్త ఒక్కో సైనికుడిలా నిలబడాలని వాసుపల్లి పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, రాష్ట్ర అధికార ప్రతినిధి కొం డా రాజీవ్ గాంధీ, దక్షిణ నియోజకవర్గ కార్పొ రేటర్లు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని ర్యాలీలు చేసిన మా గోడు వినే వారే లేరా..?

- హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట మండల కమిటి హుకుంపేట మండలం
- సర్వసభ్య సమావేశంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పై చర్చ జరపాలి.
- జీఓ నెంబర్ 2,13,51, రద్దు చేయాలని సమావేశంలో తీర్మాణం చేయాలి.!
- మెమోరాండం అందజేసిన పోరాట కమిటీ నాయకులు
- హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటీ హుకుంపేట.



**హుకుంపేట పెన్ పవర్ నవంబర్ 10** అల్లూరి జిల్లా హుకుంపట మండలం.
ఈ రోజు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వాసభ్య సమావేశంలో,హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక. పోరాట కమిటి , ప్రాజెక్ట్ అనుమతులను వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని మెమోరాండం అందజేశానట్టు పోరాట కమిటీ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.
ఈ సందర్భంగా కమిటీ కో– కన్వీనర్లు టి క్రిష్ణరావు,బి కృష్ణంరాజు మాట్లాడుతూ, ఆదివాసుల ప్రత్యేక హక్కులను చట్టాలను తుంగలోతొక్కి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏకపక్షంగా హైడ్రో పవర్ ప్రోజెక్టు నిర్మాణానికి అనుమతులు ఇచ్చి ఉందని వారు అన్నారు
ప్రభుత్వం పవార్ ప్రజెక్ట్ కోసం ఆదివాసుల అభీష్టానానికి వెతిరేకంగా, 2,13,51,జీవోలను కూడా విడుదల చేసిఉందన్నారు.
ఈ జీఓలు 1/70 చట్టానికి, పిసా చట్టానికి మరియు 1996 అటవీ హక్కుల చట్టానికి విరుద్ధం అన్నారు.
వీటిపై ఇప్పటికే ప్రభావిత ప్రాంతాల ఆదివాసీలు జిల్లా వ్యాపితంగా ఉద్యమలు చేపడుతున్నారని గుర్తు చేశారు, అనేక నిరసన ప్రదర్శనలు ఆందోళనలు కూడా చేపడున్నారన్నారు.
అందులో భాగంగానే ఈరోజు జరుగుతున్న సర్వసబ్య సమావేశంలో, పవర్ ప్రాజెక్ట్ అనుమతులు జీఓ లు రద్దుచేయాలని తీర్మానం చేయాలని కోరుతూ మెమోరాండం అందజేయడం అయ్యిందన్నారు.
పవార్ ప్రాజెక్ట్ నిర్మాణానికి వ్యతిరేకంగా తీర్మానం చేయాలని కోరారు, ఈ కార్యక్రమానికి గిరిజన సంఘం మండల అధ్యక్ష యార్యదర్శులు టి క్రిష్ణరావు పి సోమన్న నాయకులు వి లక్ష్మణ్ రావు టి అప్పలకొండపడల్ వంశీ
పోరాటకమిటి నాయకులు ఎస్ పరశురం, ఎం రామకృష్ణ,కె బాలరాజు టి కొండలరావు,పి అరుణ్ కుమార్ ఎం శోభన్ మజ్జి తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అనుబంధసంఘాలసభ్యులప్రమాణస్వీకారం...!

- కార్యక్రమానికి తరలిరండి మండల టిడిపి కార్యదర్శి తోట దొరబాబు పిలుపు



**కొయ్యూరు, పెన్ పవర్ నవంబర్ 10:** పాడేరు టిడిపి ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో అనుబంధ సంఘాల సభ్యులకు ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు టిడిపి మండల కార్యదర్శి తోట దొరబాబు తెలిపారు. ఈ నెల 12న పాడేరు మండలం కుమ్మర పుట్టు లో క్లస్టర్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్లు, గ్రామ కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల సభ్యులకు ప్రమాణ స్వీకారం జరుగుతున్నందున మండల టిడిపి జడ్పీటీసీలు ఎంపీపీలు సర్పంచులు సీనియర్ కార్యకర్తలు విధిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బంటు లక్ష్మణ్ కునిశెట్టి చందర్రావు పుట్టిక అర్జున్ పంద్ర బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని బహుళ అంతస్తుల నిర్మాణం కూలిచివేత





**గాజువాక :పెన్ పవర్ ,నవంబర్ 10**
జీవీఎంసీ 72 వార్డ్ మెహర్ నగర్ లో టౌన్ ప్లానింగ్ శాఖ అనుమతులు తీసుకోకుండా భవన నిర్మాణ దారుడు నిర్మిస్తున్న బహుళ అంతస్తును టౌన్ ప్లానింగ్ అడికారులు తొలగించారు .ఏ సి పి వెంకట్రావ్ ఆదేశాలు మేరకు టౌన్ ప్లానింగ్ అధికారి బాలరాజు. వార్డ్ ప్లానింగ్ సెక్రెటరీ , సచివాలయం సిబ్బంది నిర్మాణం తొలగింపులో పాలుగొన్నరు .

# బ్లేడుతో హల్చల్.. జీవీఎంసీ సిబ్బందిపై దాడి యత్నం..!





## పోలీసుల జోక్యంతో పరిస్థితిని అదుపులోకి..!
## పెందుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు నమోదు..!

**పెందుర్తి, పెన్ పవర్, నవంబర్ 10** : విశాఖ జిల్లా, 93వ వార్డు, ప్రహ్లాదపురం దరిలో చోటుచేసుకున్న సంఘటనతో జీవీఎంసీ సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. అక్రమ నిర్మాణాన్ని తొలగించేందుకు వెళ్లిన జోన్–8 టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు అనుకోని రీతిలో దాడి ప్రయత్నానికి గురయ్యారు. అక్రమ నిర్మాణదారుడు బ్లేడుతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారులపై తీవ్రంగా బెదిరింపులకు దిగడం కలకలం రేపింది. స్థానికుల నుండి వచ్చిన పలు ఫిర్యాదుల నేపథ్యంలో, జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రహ్లాదపురం ప్రాంతంలో ఒక అనధికార నిర్మాణం పై పరిశీలన చేపట్టారు. నిర్మాణం అనుమతులు లేకుండా జరుగుతోందని తేలడంతో, అధికారులు నిర్మాణాన్ని తొలగించే ప్రక్రియ ప్రారంభించారు.
అయితే, అదే సమయంలో నిర్మాణదారుడు బ్లేడ్‌తో తన చేతిని కోసుకుని, “ఇంకా దగ్గరికి వస్తే మీ అందరినీ కోస్తాను” అంటూ అధికారులను బెదిరించాడు. సాక్షుల ప్రకారం, ఆ వ్యక్తి నిర్మాణ మేడ మీదకు పరుగెత్తి, తన చేతి రక్తాన్ని అధికారులపై చల్లే ప్రయత్నం చేశాడు. మహిళా అధికారులపై అసభ్య పదజాలం ఉపయోగించి దుర్వినియోగం చేసినట్లు సమాచారం. దీంతో భయంతో అధికారులు అక్కడినుంచి పరుగులు తీశారు.

**పోలీసుల జోక్యం..**

జీవీఎంసీ సిబ్బంది వెంటనే పెందుర్తి పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ప్రాథమిక విచారణలో, నిర్మాణదారుడు సరైన అనుమతులు లేకుండానే నిర్మాణం జరుపుతున్నట్లు తేలింది. పోలీసులు ఇరువురికి హెచ్చరికలు జారీ చేసి, పూర్తి అనుమతులు వచ్చేవరకు ఏ పనులు చేయవద్దని సూచించారు.

**ఫిర్యాదు నమోదు**

సంబంధిత వార్డు టౌన్ ప్లానింగ్ సెక్రటరీ, దాడి యత్నంపై పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై జీవీఎంసీ ఉన్నతాధికారులు కూడా సీరియస్‌గా స్పందించినట్లు సమాచారం. కమిషనర్ కేతన్ గార్గ్కు కూడా ఈ విషయం నివేదించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇటీవలి కాలంలో అక్రమ నిర్మాణాల తొలగింపునకు వెళ్లినప్పుడు అధికారులపై దాడులు పెరుగుతున్నాయి.
ఇలాంటి ఘటనలు కేవలం వ్యక్తిగత ఆగ్రహం కాకుండా, పాలనా వ్యవస్థపై సవాలుగా మారుతున్నాయి. జీవీఎంసీ సిబ్బంది ప్రాణభయంతో పని చేయాల్సి వస్తే, నగర నిర్మాణ నియంత్రణపై ప్రభావం పడే ప్రమాదం ఉంది. పోలీసులు, మున్సిపల్ అధికారులు సమన్వయంతో ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. ప్రహ్లాదపురం ఘటన మరోసారి అధికారుల భద్రత, పాలనా వ్యవస్థ పరిరక్షణ అంశాలను ముందుకు తెచ్చింది.
అనధికార నిర్మాణాలను కట్టడి చేసే ప్రయత్నాలపై ప్రతిఘటనలు కొనసాగుతుండగా, ఇలాంటి దాడులపై కఠిన చర్యలు తీసుకోవడం తప్పనిసరి అయింది.



# మధురవాడకు కొత్త గుర్తింపు

**చంద్రంపాలెం ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ పనులకు శంకుస్థాపన**
**ఆరు నెలల్లో ప్రజలకు అందుబాటులోకి – భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**





**భీమిలి, పెన్ పవర్, నవంబర్ 10 :**మధురవాడ ప్రాంతానికి ల్యాండ్‌మార్క్‌గా నిలిచే చంద్రంపాలెం ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరా వు సోమవారం శంకుస్థాపన చేశారు. రూ. 3.23 కోట్ల వ్యయంతో ఆధునిక డిజైన్‌లో నిర్మించను న్న ఈ బ్రిడ్జ్‌ను ఆరు నెలల్లో పూర్తి చేసి ప్రజల కు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా మాట్లాడుతూ, చంద్రంపాలెం ప్రాంత ప్రజల చిరకాల స్వప్నమైన ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జ నెరవేరబోతోందన్నారు. గతంలో నేషనల్ హైవే, మెట్రో అధికారుల అభ్యంతరాల కారణంగా పనులు ఆలస్యమ య్యాయని తెలిపారు. మెట్రో ప్రాజెక్టు డిజైన్ లో ఆటంకం కలగకుండా మార్పులు చేయిం చి, అనుమతులు పొందామని చెప్పారు.
నిత్యం నాలుగు వేలమంది విద్యార్థులు, వందలాది ప్రజలు రద్దీగా ఉండే రోడ్డును దాటడానికి ఇబ్బందులు పడుతున్నారు. అనేక ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఈ బ్రిడ్జ్ నిర్మాణంతో ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది, అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.చంద్రంపాలెం పాఠశాల క్రీడామై దానంలో వర్షాల కారణంగా నీరు నిలిచిపో తున్న సమస్యను కూడా త్వరలో పరిష్కరిస్తా మని ఆయన తెలిపారు. బ్రిడ్జ్ డిజైన్‌లను ఎమ్మెల్యే గంటా పరిశీలించారు.

**విశాఖకు భారీ పెట్టుబడులు గంటా**

ఎమ్మెల్యే గంటా తెలిపారు నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే భాగస్వామ్య సద స్సులో రూ. 10 లక్షల కోట్ల విలువైన పరిశ్ర మల ఒప్పందాలు జరగనున్నాయి. వాటిలో విశాఖకు కూడా ప్రాధాన్యత ఉంటుందని చెప్పా రు.గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెం చర్, సిఫీ, సత్వా వంటి అంతర్జాతీయ సంస్థ లు విశాఖలో పెట్టుబడులు పెట్టబోతున్నాయ ని, ఇవి రాష్ట్ర అభివృద్ధికి కొత్త ఊపునిస్తాయని పేర్కొన్నారు.భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు వచ్చే ఏడాది జూలై నాటికి పూర్తి కానుందని, దానికి అనుసంధానంగా రూ. 175 కోట్లతో ఏడు మాస్టర్ ప్లాన్ రోడ్లను యుద్ధప్రాతిపదికన నిర్మిస్తున్నామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, ఇంజనీర్ శాంతిరాజు, కార్పొరే టర్లు మొల్లి హేమలత, పిల్లా మంగమ్మ, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గంటా నూకరాజు, లొడగల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## విమాననగర్‌లో నూతన సామాజిక భవన ప్రారంభోత్సవం







- ప్రజా సౌకర్యాల విస్తరణ దిశగా కీలక అడుగు
- ఎమ్మెల్యే గణబాబుకు కృతజ్ఞతలు తెలిపిన స్థానికులు

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 10 :**విశాఖపట్నం నగరంలోని 90వ వార్డు విమాననగర్, ఎన్ఏడి కొత్త రోడ్డులో నూతనంగా నిర్మించిన సామాజిక భవనం (మొదటి అంతస్తు) ను ఈ రోజు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం సందర్భంగా స్థానిక ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే గణబాబు అన్నారు ం “విమాననగర్‌ను ఒక మోడల్ కాలనీగా తీర్చిదిద్దే సంకల్పంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. ప్రజా అవసరాలకు అనుగుణంగా సదుపాయాలు కల్పించడమే మాకు ముఖ్య లక్ష్యం. ఈ సామాజిక భవనం ప్రజల సమావేశాలు, సామూహిక కార్యక్రమాలు, సాంస్కృతిక వేడుకలు నిర్వహించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు.
ఆయన తదుపరి మాట్లాడుతూ, ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రస్తుతమున్న అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని, కాలనీ మౌలిక వసతులు, రోడ్లు, పార్కులు, డ్రైనేజీ వ్యవస్థ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. “విమాననగర్ ప్రజలకు అవసరమైన అన్ని సదుపాయాలు సమకూర్చి ఈ ప్రాంతాన్ని ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతాం,” అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ, వార్డు ముఖ్య కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులు ప్రభుత్వ విప్ గణబాబుకి కృతజ్ఞతలు తెలుపుతూ అభివృద్ధి కార్యక్రమాలకు మద్దతు ప్రకటించారు.

# వైద్య సహాయం కోసం ప్రజలకు ప్రభుత్వం అండ





92వ వార్డు, వెంకటాపురంలో సీ.ఎం.రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 10 :**ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా చేసుకున్న రాష్ట్ర ప్రభుత్వం, వైద్య చికిత్స కోసం ఇబ్బంది పడుతున్న పేద ప్రజలకు సకాలంలో ఆర్థిక సహాయం అందించడంలో ముందంజలో ఉందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు అన్నారు. సోమవారం ఆయన 92వ వార్డు, వెంకటాపురంలో లబ్ధిదారుల ఇళ్లను స్వయంగా సందర్శించి, సీ.ఎం. రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం రూ.లక్ష 30వేల 710ల విలువైన నాలుగు చెక్కులు పంపిణీ చేశారు.

లబ్ధిదారుల వివరాలు పొట్నూర్ కావ్య రూ.51వేల,310లు, సత్యవరపు సూర్యారావు రూ.30వేల, 400లు, ఎల్లపు గణేష్ రూ.30వేలు, కొండవలస హైమంజి రూ. 19వేలు పార్టీలకు అతీతంగా గణబాబు సహాయం అందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ వైద్యపరమైన అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి పార్టీ రాజకీయాలకు అతీతంగా, కేవలం అర్హత ఆధారంగా సీ.ఎం. రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నాం. ప్రజల ప్రాణాలు ముఖ్యం ప్రతి ఒక్కరికీ సకాలంలో చికిత్స లభించేలా ప్రభుత్వం కృషి చేస్తోంది." అతను మరోసారి ప్రజలకు హామీ ఇచ్చారు ు ఎవరైనా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నపుడు తమ వార్డు స్థాయి ప్రజా ప్రతినిధులను సంప్రదించి సహాయం పొందవచ్చని తెలిపారు.

**సామాజిక స్ఫూర్తిని ప్రతిబింబించిన కార్యక్రమం..**

లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి చెక్కులు అందజేయడం ద్వారా ప్రజలతో మమేకం కావాలనే గణబాబు నిబద్ధత స్పష్టమైంది. ఈ విధానం ప్రజలకు చేరువైన పరిపాలనకు నిదర్శనమని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దాడి రమేష్ నాయుడు, కంపర ఆనంద్, లత, గొంతిన శ్రీను, అప్పలరాజు, రఘు, హేమంత్, తతబాబు, బాబు, రాజు, భాస్కర్ రాజు, వెంకటరావు, ఈశ్వరరావు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ విధమైన చర్యల వల్ల పేదవారికి ఆసుపత్రి ఖర్చుల భారాన్ని తగ్గించడమే కాకుండా, వైద్య సదుపాయాలపై విశ్వాసం పెరుగుతోందని స్థానిక ప్రజలు అభినందించారు.



## 87వ వార్డ్ లో అండర్ గ్రౌండ్ ఎలక్ట్రికల్ కేబుల్ పనులను పరిశీలిస్తున్న రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాధం





**కూర్మన్నపాలెం :పెన్ పవర్ ,నవంబర్ 10** :మహా విశాఖ నగర పాలక సంస్థ 87వ వార్డ్ పరిధిలో అండర్ గ్రౌండ్ ఎలక్ట్రికల్ కేబుల్ పనులు ఏ పి ఈ పి డి సి యల్ వారి ఆధ్వర్యంలో జరుగుచున్నవి అన్న సంగతి విధితమే . ఈ పనులను రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాధం పరిశీలించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ జరుగుతున్న పనులు వేగంగా పూర్తి చెయ్యాలని, ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు విజయరామరాజు, రాజన్ రాజు, పావాడా రమణమూర్తి,కాండ్రేగుల శ్రీనివాసనాయుడు,డీవీ. సూరిబాబు,బొడ్డా సన్యాసి,గండేపల్లి రాము, కోరుకొండ కళ్యాణ్ చెక్రవర్తి,సుందర్ సునీల్, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయాలు కిట కిట లు



**పద్మనాభం, పెన్ పవర్, నవంబర్ 10** :పద్మనాభం మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న శివాలయాలు సోమవారం కిట కిట ఆడాయి. కార్తీక మాసంలో భాగంగా 3వ సోమవారం కావడంతో పలు గ్రామాల్లో ఉన్న శివాలయాలు భక్తులతో ఉన్న ప్రాంగణాలు అంత నిండి లైనుల లో మహిళ నిలబడి భక్తిశ్రద్ధలతో శివాలయం పూజా కార్యక్రమాలు చేయించుకున్నారు. దీనిలో భాగంగా విలాస్ ఖాన్ పాలెం. అనంతవరం గందవరం. పద్మనాభం మద్ది తుని వలస. బీ తాళ్లవలస కొర్రపల్లి ఈ గ్రామాల్లో ఆలయ పూజారులు తెల్లవారు 3:00 నుండి ఆలయాల్లో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు దీనిలో భాగంగానే అనంత పద్మనాభ స్వామి గిరిపై ఉన్న అనంతుడిని కొండకు దిగువున ఉన్న కుంతీ మాధవస్వామిని దర్శించుకున్నారు.

# సంస్కృతి ఈఎం పాఠశాల విద్యార్థులు ఆటల పోటీల్లో స్వర్ణ పథకం



**పద్మనాభం, పెన్ పవర్, నవంబర్ 10 :** పద్మనాభం మండలంలోని కొవ్వాడ గ్రామంలో నిర్వహిస్తున్న సంస్కృతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ఆదివారం అనకాపల్లి ఏ ఎం ఏ ఎల్ లో జిల్లా స్థాయి టేక్వాండో ఛాంపియన్‌షిప్ లో విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరిచారు. ఈ పోటీలలో ఆ పాఠశాల విద్యార్థులు 5 స్వర్ణ (గోల్డ్), 5 రజత (సిల్వర్), 2 కాంస్య (బ్రాంజ్) పతకాలను సాధించారు. ఇదే ఆటల పోటీలు నవంబర్ 14 . 15 తేదీలలో కాకినాడ లో జరగనున్న రాష్ట్ర స్థాయి టేక్వాండో ఛాంపియన్‌షిప్ కు మా స్కూల్ నుండి కె. లిఖిత, యస్ లోషిక, ఆర్ రిషిత బి మనోజ్ సాయి , కె.యస్వంత్ ఈ 5 మంది విద్యార్థులు ఎంపికయ్యారు పాఠశాల నిర్వాహకులు ఈ విజయంపై సంస్కృతి స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందించారు

## ఉనికి కోసం "డప్పు "కొట్టుకునే అవసరం మాకు లేదు...!

మండల వైసీపీ నేతలు కార్యకర్తలు టిడిపి నేతలకు చురక



**కొయ్యూరు, పెన్ పవర్ నవంబర్ 10 :** నాలుగు సంవత్సరాల పదవీకాలంలో డ్రైనేజీలు ఒక్కసారి కూడా పూడిక తీసిన దాఖలాలు లేవని, అలాగే తీర్మానాల కోసం నెలల తరబడి తిప్పించుకున్న దాఖలాలు లేవని వైసిపి మండల ఉపాధ్యక్షులు నర్సి కృష్ణ ఎద్దేవా చేశారు. సోమవారం స్థానిక విలేకరులకు వైసీపీ నేతలు కార్యకర్తలు టిడిపి సర్పంచు పీట సింహాచలం పై పలు ఆరోపణలతో కూడిన ప్రకటన విడుదల చేశారు. రాజేంద్రపాలెం వీధి రోడ్ల విషయంలోనూ, వాటర్ ట్యాంక్, గిరిజన భవన తీర్మానానికి నెలల తరబడి తిరిగిన తీర్మానం ఇవ్వలేదని, అప్పటికి ఉన్నత అధికారులు దృష్టికి తీసుకొని వెళితే అప్పుడు తీర్మానంపై సంతకం పెట్టిందని వారన్నారు. అలాగే రాజేంద్రపాలెం వీధిలైట్లు నాలుగు రోడ్ల జంక్షన్లో పెట్టకుండా, మెయిన్ రోడ్ లో వేయవలసిన డూమ్ లైట్లు టిడిపి కార్యకర్తల ఇంటి వద్ద వేయటం వివక్ష కాదా అని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాకరి బాలరాజు వార్డు మెంబర్, దిబ్బ కుమారి, దిబ్బ రాజుబాబు, నర్సి కిరణ్, దిబ్బ నారాయణమ్మ, డి లోవరాజు, కే బుజ్జిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# గోపాలపట్నంలో వివాహిత ఆత్మహత్య కేసు

- హత్య ఆరోపణలతో కలకలం
- కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్న గోపాలపట్నం పోలీసులు





**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 10 :**విశాఖ జిల్లా గోపాలపట్నం ప్రాంతంలో జరిగిన ఒక దారుణ ఘటన స్థానికులను కలచివేసింది. రామకృష్ణనగర్‌లో నివసిస్తున్న 25 ఏళ్ల వివాహిత దేసంశెట్టి విజయశ్యామల ఆదివారం రాత్రి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటనపై గోపాలపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం మండలం దుప్పతూరు గ్రామానికి చెందిన శ్యామల, గోవాడకు చెందిన వేపాడ దిలీప్ శివకుమార్‌తో గత సంవత్సరం (2024 డిసెంబరు నెలలో) వివాహం జరిగింది. శివకుమార్ ఒక ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఉద్యోగ నిమిత్తం గత ఆరు నెలలుగా దంపతులు గోపాలపట్నంలోని రామకృష్ణ నగర్‌లో అద్దె ఇంట్లో నివసిస్తున్నారు. ఆదివారం రాత్రి శ్యామల తన ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న శివకుమార్ వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ పోలీసులకు ఫోన్ చేసి విషయం తెలియజేశాడు. ఘటన స్థలానికి ఏసీపీ పృథ్వితేజ్, సీఐ సన్యాసినాయుడు బృందంతో చేరుకుని విచారణ చేపట్టారు.

**తల్లిదండ్రుల ఆరోపణలు..**

శ్యామల తల్లిదండ్రులు, సోదరుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ "మా కూతుర్ని మా అల్లుడు హత్య చేశాడు.. ఇది ఆత్మహత్య కాదు, పూర్వ ప్రణాళిక ప్రకారం హత్య" అని ఆరోపించారు. శ్యామల మరణంపై పూర్తి విచారణ జరపాలని, న్యాయం చేయాలని వారు పోలీసులను వేడుకున్నారు.

**పోలీసు దర్యాప్తు..**

గోపాలపట్నం పోలీసులు ఈ కేసును అనుమానాస్పద మరణంగా నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఫోరెన్సిక్ సాక్ష్యాలు సేకరిస్తున్నారు. శ్యామల మరణానికి గల అసలు కారణం తెలుసుకునేందుకు కుటుంబ సభ్యులు, భర్త వేపాడ దిలీప్ శివకుమార్, పొరుగువారిని ప్రశ్నిస్తున్నారు. శవాన్ని స్వాధీనం చేసుకుని విశాఖ కేజీహెచ్ (కింగ్ జార్జ్ హాస్పిటల్) కు పోస్టుమార్టం కోసం తరలించారు.

వివాహిత శ్యామల మరణం పట్ల స్థానికులు, మహిళా సంఘాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాయి. "ఇలాంటి ఘటనలు తరచూ చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. మహిళా భద్రతపై, కుటుంబ వ్యవస్థల్లో ఉన్న మానసిక ఒత్తిళ్లపై ప్రభుత్వం దృష్టి సారించాలి" అని మహిళా సంఘాల ప్రతినిధులు వ్యాఖ్యానించారు. పోలీసులు పోస్ట్‌మార్టం రిపోర్ట్ ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. మృతురాలి కుటుంబం చేసిన హత్య ఆరోపణలపై కూడా ప్రత్యేక దర్యాప్తు బృందం నియమించవచ్చని సమాచారం.

# విశాఖ భక్తి మయంగా మారేందుకు సిద్ధమైన బురుజుపేట అమ్మవారి ఉత్సవాలు!

- శ్రీ శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్
- భక్తుల సౌకర్యానికి ప్రత్యేక చర్యలు





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 10 :**బురుజుపేట శ్రీ శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవములు నవంబర్ 21వ తేదీ నుంచి వచ్చే నెల 19వ తేదీ వరకు ఘనం గా నిర్వహించబడనున్నాయి. ఈ సందర్భంగా శివాజీపాలెం క్యాంప్ కార్యాలయంలో మాసో త్సవాల పోస్టర్‌ను నగర దక్షిణ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ గారు ఆవిష్కరించారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అమ్మవారి దర్శనాల కోసం భక్తులు భారీగా తరలివస్తారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దర్శనాలు జరిగేలా అధికారులు సమన్వయం చేసుకోవాలి. త్వరలో మాసోత్సవాల నిర్వహణ కు సంబంధించిన సమన్వయ కమిటీ సమావే శం నిర్వహిస్తాం, అని తెలిపారు ఆలయ ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి శోభారాణి గారు మాట్లాడుతూ, నవంబర్ 27న మొదటి గురువారం ఉత్సవాలు ప్రారంభమవు తాయని, అనంతరం డిసెంబర్ 4, 11, 18 తేదీల్లో రెండవ, మూడవ, నాల్గవ గురువారపు ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. డిసెంబ ర్ 13న రథయాత్ర, డిసెంబర్ 18న మహా అన్నదాన ప్రసాదం ఘనంగా నిర్వహించను న్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఈఓ ఆనంద్ కుమార్, ఈఈ రమణ, డీఈ హరిరాజు, ఆలయ ఇన్స్పె క్టర్ నరసింహనాయుడు, సదరన్ ఇన్ఫి ట్యూట్స్ అధినేత సతీష్ పొన్నం తదితరులు పాల్గొన్నారు.

# 40వ అఖిల భారత తపాలా టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ప్రారంభం






**విశాఖ , పెన్ పవర్ నవంబర్ 10.**
క్రీడలు మానసిక వికాసానికి శరీర దారుఢ్యానికి దోహదం చేస్తాయని ఎపి సర్కిల్ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ బి.పి.శ్రీదేవి పేర్కొన్నారు. తపాలా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న 40వ అఖిల భారత తపాలా టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ఈ నెల 10వ తేదీ సోమవారం నుండి 14వ తేదీ శుక్రవారం వరకు నగరంలోని ఎం.వి.పి కాలనీ, ఎస్3 స్పోర్ట్స్ జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసిక వికాసానికి దేహ ధారు ఢ్యానికి చాలా దోహదం చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన వెయిట్ లిఫ్టింగ్లో అర్జున అవార్డు గ్రహీత నీలంసెట్టి లక్ష్మి మాట్లాడుతూ ఏ రంగంలో రాణించాలన్నా ముందుగా శారీరక ఫిట్నెస్ ముఖ్యమని దానికి క్రీడలు చాలా ఉపయోగ మన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశాఖపట్నం రీజియన్ పోస్ట్ మాస్టర్ జనరల్ వి.ఎస్.జయ శంకర్ మాట్లాడుతూ ప్రతిష్ఠా త్మకమైన ఈ క్రీడలను విశాఖలో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ టేబుల్ టెన్నిస్ క్రీడల్లో దేశంలోని 14 తపాలా సర్కిళ్లకు చెందిన మొత్తం 129 మంది క్రీడాకారులు ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, తమిళనాడు, గుజరాత్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, తెలంగాణ, ఛత్తీస్గఢ్, అస్సాం, ఝార?ండ్, పంజాబ్ మరియు ఆంధ్రప్రదేశ్ సర్కిళ్ల నుండి పురుషులు మరియు మహిళల విభాగాల్లో పాల్గొంటున్నారన్నారు. ఈ క్రీడల్లో పాల్గొంటున్న జట్లందరికీ ముఖ్య అతిథులు శుభాకాంక్షలు తెలియజేసి, "గెలుపు–ఓటములు సహజం, కానీ నిజమైన విజయం క్రీడాస్ఫూర్తి, స్నేహభావం, మరియు ఈ కార్యక్రమంలో ఏర్పడే జ్ఞాపకాలలో ఉంటుందని పేర్కొన్నారు. పురుషుల విభాగంలో తొలి మ్యాచ్ పశ్చిమ బెంగాల్ సర్కిల్ మరియు ఉత్తర ప్రదేశ్ సర్కిల్ మధ్య, మహిళల విభాగంలో తొలి మ్యాచ్ ఆంధ్రప్రదేశ్ సర్కిల్ మరియు ఉత్తర ప్రదేశ్ సర్కిల్ మధ్య జరిగింది.
ఈ సందర్భంగా ఒక ప్రత్యేక పోస్టల్ కవర్ను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో విశాఖ పట్నం డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ ఎన్.వి.ఎస్.ఎన్.రాజు, విశాఖపట్నం డివిజన్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ పి.కోమల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రమాణ స్వీకారం



**విశాఖ పెన్ పవర్ నవంబర్ 10:**విశాఖ జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం రి.నెం.500/82 ప్రమాణ స్వీకార మహోత్సవం రేపు నవంబర్ 11 మంగళవారం ఉదయం 10 గంటలకు జరిగే నూతన కార్యవర్గం అధ్యక్షులుగా ముసిడిపల్లి రమణ అధ్యక్షులుగా కోడూరు గణపతి రావు ప్రధాన కార్యదర్శిగా నరవ పైడిరాజు కోశాధికారుగా గోవాడ సురేష్ కుమార్ ప్రతినిధిగా బలంకి వెంకట్రావు ఇతర కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం మహోత్సవానికి ప్రతినిధులు నాయకులు హాజరవుతున్న సందర్భంగా విశాఖ జిల్లాలో ఉన్న నాయి బ్రాహ్మణ సంఘాలు జోనల్ అధ్యక్షులు కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు పెద్దలు సంఘ శ్రేయోభిలాషులు కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరు కావాలని విశాఖ జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి నరవ పైడిరాజు తెలియజేశారు

## ఫోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలి- గంజాయి నిర్మూలనకు అందరూ సహకరించాలి

* జీకే వీధి ఎస్సై సురేష్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్10:**అల్లూరి సీతారామరాజు జిల్లా,గూడెం కొత్తవీధి మండల కేంద్రంలోని స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం సీడీపీవో ఝాన్సీబాయి ఆదేశాల మేరకు అంగన్వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గూడెం కొత్తవీధి ఎస్ఐ సురేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ, "మండలంలో గంజాయి సాగు, రవాణాకు అడ్డుకట్ట వేయడం అందరి బాధ్యత. గంజాయి వ్యసనంతో గిరిజన యువత జీవితాలు నాశనమవుతున్నాయి. అంగన్వాడీ కార్యకర్తలు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, గంజాయి మత్తు నుంచి యువతను దూరంగా ఉంచే ప్రయత్నం చేయాలి" అని అన్నారు.పోలీసు శాఖ గంజాయి నిర్మూలనలో కఠిన చర్యలు తీసుకుంటోందని, గ్రామాల్లో ఎక్కడైనా ఇలాంటి కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. అలాగే గంజాయి స్థానంలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులను ప్రోత్సహించేలా అవగాహన కల్పించాలని సూచించారు.అదేవిధంగా బాల్య వివాహాలు, పోక్సో చట్టాలపై అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు డి. వలసమ్మ, డి. మోహినీ, ఎల్.ఎస్. మాలతీ దేవి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## టెన్త్ క్లాస్ పరీక్షల నిర్వహణ సెంటర్ల పరిశీలన...!

* పాఠశాల గదులను పరిశీలిస్తున్న ఎంఈఓ -2 ప్రసాద్



**కొయ్యూరు, పెన్ పవర్ నవంబర్ 10**
2026 మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తామని జిల్లా అసిస్టెంట్ కమిషనర్ (ఎగ్జామ్స్ ) శశి కుమార్ తెలిపారు. సోమవారం మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, గిరిజన సంక్షేమ బాలుర- వన్, గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల ను ఎంఈఓ వి జె ఎస్ ప్రసాద్ తో కలిసి సందర్శించారు. అనంతరం తరగతి గదులను పరీక్షల నిర్వహణకు పరిశీలించారు. విద్యుత్తు,త్రాగునీరు మెడికల్ తదితర సౌకర్యాలపై ప్రధానోపాధ్యాయులతో ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం




* సామాజిక, విద్యా, ఆరోగ్య పరిమాణాలపై దృష్టి



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 10 :** జీవీఎంసీ 92వ వార్డు, జనతాకాలనీలో జనతా మహిళా సేవా సంఘం ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా నందవరపు సోములు, రాష్ట్ర యువశక్తి అవార్డు గ్రహీత మరియు సంఘం గౌరవ అధ్యక్షురాలు పాల్గొని ప్రసంగించారు.
ఈ సందర్భంగా నందవరపు సోములు ప్రసంగిస్తూ, పర్యావరణానికి హానికరమైన ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని తగ్గించి, నార, గుడ్డ వంటి పునర్వినియోగ సంచులను ఉపయోగించాలని ప్రజలకు సూచించారు. "పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు కృషి చేయాలనే ఆమె సందేశం ఈ కార్యక్రమంలో ప్రధానంగా వున్నది. సామాజిక చైతన్యం సంఘం అధ్యక్షురాలు ఎం.విమల చెప్పారు, పర్యావరణ పరిరక్షణపై చైతన్యం అందరికి ఉండాలి. ముఖ్యంగా యువత ముందుకెళ్లి ప్రకృతిని కాపాడడంలో పాలుపంచుకోవాలి అని ఆమె అభిప్రాయపడ్డారు. విద్యార్థుల అవగాహనపై ఉపాధ్యక్షురాలు బలివాడ రమా కుమారి మాట్లాడుతూ, ప్రాథమిక పాఠశాల స్థాయినుండి పీజీ వరకు విద్యార్థులకు ప్రతి శనివారం అవగాహన కార్యక్రమాలు ప్రభుత్వ వేదిక ద్వారా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని పరిరక్షించడంలో కూడా ప్రత్యేక శ్రద్ధ అవసరమని ఆమె చెప్పారు.
ఆరోగ్య సమస్యలపై అవగాహనపై ప్రధాన కార్యదర్శి కాళ్ళ శ్రీదేవి చెప్పారు, నాణ్యతలేని ప్లాస్టిక్ సంచులు మాత్రమే కాకుండా పేపర్ టీ గ్లాసుల వల్ల కూడా క్యాన్సర్ వంటి ఆరోగ్య సమస్యలు రావచ్చుని. అందువల్ల ప్రజలను చైతన్య పరచడం అత్యవసరమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం కేవలం అవగాహన సృష్టించడం మాత్రమే కాక, ప్రాథమిక స్థాయిలో యువత, విద్యార్థులు, స్థానికులు పర్యావరణ పరిరక్షణకు కట్టుబడేలా ప్రేరేపించింది. ర్యాలీ నిర్వహణ ద్వారా నేరుగా ప్రజలతో ఇంటరాక్టివ్ విధానం సృష్టించడం, సంఘంలోని మహిళా నేతలు, విద్యార్థులు, వృద్ధులు, ఇతర స్థానికులు భాగస్వామ్యం అయ్యేలా చేయడం ఈ కార్యక్రమానికి ప్రత్యేకత ఇచ్చింది. ప్రజల్లో ప్లాస్టిక్ నిషేధం, పునర్వినియోగ సామగ్రి వాడకం పై అవగాహన. విద్యార్థుల ద్వారా పర్యావరణ పరిరక్షణకు యువతలో చైతన్యం పెంపొందించడం. ఆరోగ్య, సాంఘిక, విద్యా పరంగా సమగ్ర అవగాహన కార్యక్రమాల ప్రారంభం. కార్యక్రమం ముగిసిన తర్వాత, కాలనీలో ర్యాలీ నిర్వహించబడింది, ప్రజలలో ప్రత్యక్షంగా చైతన్యాన్ని కలిగించడం, మరియు పర్యావరణ పరిరక్షణలో కృషి చేసే సామాజిక బాధ్యతను గుర్తించడం లక్ష్యంగా పెట్టబడింది.

## వైసీపీ విధానం వెనకబడే మార్గం

### విశాఖలో పెట్టుబడుల వర్షం: ఎం.పీ భరత్"




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 10 :**విశాఖ పార్లమెంట్ సభ్యుడు భరత్ తెలిపారు దేశ ఐక్యతకు ప్రతీక అయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా విశాఖలో యూ నిటీ మార్చ్ నిర్వహిస్తున్నాం. నవంబర్ 12న సాగరతీరంలో, 17న గాజువాకలో యూనిటీ మార్చ్ జరగనుంది. ఈ కార్యక్రమాల్లో సేవా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాను" అని అన్నారు.దేశ ఐక్యతకు మార్గదర్శకుడైన సర్ధార్ వల్లభాయ్ పటేల్ కు గుర్తింపు ఇవ్వడంలో కాంగ్రెస్ విఫలమైందని, అయితే బీజేపీ ప్రభుత్వం గుజరాత్లో ప్రపంచంలోనే ఎత్తయిన పటేల్ విగ్రహాన్ని నిర్మించి ఆయనకు గౌరవం చాటిందని ఎంపీ భరత్ పేర్కొన్నారు.

సి ఐ ఐ సమ్మిట్తో విశాఖ అభివృద్ధి దిశగా

నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో జరగనున్న సి ఐ ఐ సమ్మిట్ గురించి మాట్లాడుతూ, శ్రీభరత్ చెప్పారు ఈ సమ్మిట్ ద్వారా 400కు పైగా ఒప్పందాలు కుదురుతాయి. 9 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రానున్నాయి. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతూ, పెట్టుబడుల వర్షానికి వేదికగా మార్చుతున్నాం. ఇప్పటికే మంత్రి వర్గం ఈ పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. రానున్న వారం రోజులలో పలు శంకుస్థాపనలు జరగనున్నాయి" అని వివరించారు

అభివృద్ధి అంటే వైసీపీకి తెలియదు ఎంపీ భరత్ విమర్శ

వైసీపీ పాలనను ఎండగట్టిన ఎంపీ భరత్, "రాష్ట్రానికి పెట్టుబడులు రావడం వైసీపీకి ఇష్టం లేదు. పేదలను పెదరికంలోనే ఉంచడమే వారి ధోరణి. ప్రజా ప్రయోజన పథకాలను రద్దు చేశారు. పెట్టుబడిదారులను వెనక్కి పంపించారు" అని విమర్శించారు.
విశాఖలో జరుగుతున్న ప్రపంచ స్థాయి పెట్టుబ డి సదస్సు సమయానికే వైసీపీ ర్యాలీలు నిర్వహించడం వారి కుటిలతకు నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు.వైద్య కళాశాలలపై నిజమైన కట్టుబాటు ఉంటే, ఋషికొండలో వృథాగా ఖర్చు చేసిన డబ్బులతో ఉత్తరాంధ్రలో మెడికల్ కాలేజీలు నిర్మించేవారు" అన్నారు.
వైసీపీ ప్రభుత్వం కాలంలో సీఎం పర్యటనకు 7 కోట్లు ఖర్చు అయ్యేవి, ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో 25 లక్షలు చాలు. వైసీపీ నాయకుల్లో చాలా మంది దుర్మార్గులు, మినహాయింపులు చాలా తక్కువ" అని ఎంపీ వ్యాఖ్యానించారు.

ప్రజల తీర్పు వైసీపీకి బుద్ధి చెబుతుంది

వైసీపీ పాలన ప్రజలకు విసుగు తెచ్చిందని, ప్రజలు ఎన్నికల్లో సరైన తీర్పు ఇచ్చారని భరత్ అన్నారు.బూతులు తిట్టిన వారికి పదవులు, నేరారోపణలున్నవారికి మంత్రిపదవులు ఇచ్చింది వైసీపీ. ఇలాంటి పార్టీకి ప్రజల్లో ఇక నమ్మకం లేదు. అభివృద్ధి పథంలో ముందుకు సాగే ఏపీ కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది" అని తెలిపారు.

## పాడేరు డిపోకు కొత్త బస్సులు మంజూరు చేయాలి



**మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు విజ్ఞప్తి**

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్10:**అల్లూరి సీతారామరాజు జిల్లా పూర్తిగా అటవీ మరియు ఆదివాసీ గిరిజన ప్రాంతం కావడంతో, ప్రజల రవాణా సౌకర్యాల కోసం పాడేరు ఆర్టీసీ డిపోకు కొత్త బస్సులు మంజూరు చేయాలని మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులను కోరారు.ఈ మేరకు ఆయన "రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి"కి పంపిన లేఖలో, ప్రస్తుతం పాడేరు డిపో నుండి సుదూర ప్రాంతాలకు నడుపుతున్న బస్సులు పాతవిగా మారి తరచుగా మార్గమధ్యంలో ఆగిపోతున్నాయని పేర్కొన్నారు. దీని వల్ల ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలోని 98 శాతం ప్రయాణీకులు పేద వర్గాలకు చెందినవారని, వారి రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకొని పాడేరు డిపోకు తగినన్ని కొత్త బస్సులు కేటాయించాలని, అదనంగా మరికొన్ని ముఖ్యమైన మార్గాలకు బస్ సేవలు ప్రారంభించాలని బాలరాజు లేఖలో కోరారు.

## పైథాన్ ఆర్టిపిషియల్ ఇంటిలిజెన్స్ కోర్స్ పై విద్యార్థినీ లకు శిక్షణ తరగతులు.

ప్రిన్సిపాల్ డా. కె. సుధా.




**కొయ్యూరు, పెన్ పవర్ నవంబర్ 10 :** మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థిని, విద్యార్థులు పైథాన్ మరియు ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ కోర్స్ ను ఎంపిక చేసుకొనుటకు 5, రోజుల పాటు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె సుధా తెలిపారు. కొయ్యూరు మండలం మరియూపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం పి ఎం ఉషా పథకంలో భాగంగా పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. వి చిట్టబ్బాయి ఆధ్వర్యంలో ఇక్కడ కళాశాల విద్యార్థినులకు పైథాన్, ఆర్టిఫీషియల్, ఇంటిలిజెన్స్ కోర్స్ ను అవసరం పై సోమవారం శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధా మాట్లాడుతూ ఈ వర్క్ షాప్ నీ వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోఅర్డినేటర్ రాజబాబు, శేఖర్, కార్తీక్ రెడ్డి, దవలప్మెంట్, డేటా సైన్స్, ఆటోమేషన్, స్టాఫ్ వేరే దవలప్మెంట్ తదితర వాటిపై విశోధికరిస్తం అని అన్నారు.

# కాఫీ కార్మికులకు కనీస వేతనం అమలు - సత్యాంజనేయ (విశాఖ ఏ.పీ.ఎఫ్.డి.సి కాఫీ వర్కర్స్ యూనియన్) ఏఐటీయూసీ

## కాఫీ కార్మికుల విజయం



**పాడేరు,పెన్ పవర్,నవంబర్ 10:**ఏ.పీ.ఎఫ్.డి.సి అధికారులతో కాఫీ కార్మికుల సమస్యలపై విశాఖ ఏ.పీ.ఎఫ్.డి.సీ. కాఫీ వర్కర్స్ యూనియన్ (ఏ.ఐ.టి.యు.సి. అనుబంధం)తో చింతపల్లి డివిజనల్ మేనేజర్ కార్యాలయం వద్ద చింతపల్లి, పాడేరు, ఆర్.వి.నగర్, నర్సీపట్నం ల డివిజన్ మేనేజర్ల తో చర్చలు అవ్వటం జరిగింది. ఈ చర్చల్లో విశాఖ ఏ.పీ.ఎఫ్.డి.సీ. కాఫీ వర్కర్స్ యూనియన్ (ఏ.ఐ.టి.యు.సి. అనుబంధం) గౌరవ అధ్యక్షులు కె.సత్యాంజనేయ పాల్గొని మాట్లాడుతూ గతంలో కాఫీ పండ్ల సేకరణ చేసే కార్మికులకు రోజు కూలీ 320.99 పైసలు ఇచ్చేవారని అయితే గతంలోని కూలి రేట్లు కనీస వేతన పెంచాలని అనేక దఫాలుగా ఏ.ఐ.టి.యు.సి. పోరాటాలు నిర్వహించిందని ఆ పోరాటాల ఫలితంగా కనీస వేతనం 350.82 పైసలు పెరిగిందని అన్నారు. అయితే నాలుగు డివిజన్ల మేనేజర్లు కూడా కనీస వేతనం అమలు చేస్తామని తెలియజేయడంతో యూనియన్ తో జరిగిన చర్చలు సఫలమయ్యాయని సత్యాంజనేయ అన్నారు. అలానే ప్రమాదవశాత్తు చనిపోతే 2 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇస్తామని చెప్పటం జరిగిందని అన్నారు. పి.ఎఫ్. ఖాతాలు సంబంధించి కొన్ని సాంకేతిక లోపాల వలన పి.ఎఫ్ డబ్బులు కట్ అవ్వటం లేదని అన్నారు. ఆయొక్క సాంకేతిక లోపాలను సరి చేయుటకు డివిజనల్ కార్యాలయంకు కార్మికులు వచ్చినట్లయితే అవి సరిచేసి పి.ఎఫ్. కట్టయ్యే విధంగా చూస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. అలానే కాఫీ పండ్ల సేకరణ రేటు ఒక కిలో కు 6 రూపాయల 66 పైసలకు పెంచుతున్నామని అన్నారు. అలానే 4 వేల హెక్టర్లకు గాను 18 మంది మాత్రమే హెల్పేర్లు ఉన్నారని ఇన్ని హెక్టార్లు ఇంత తక్కువ మంది తో సాధ్యపడదని సత్యాంజనేయ అన్నారు. 4 వేల హెక్టార్లుకు సరిపడ హెల్పర్ల పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేయగా ఉద్యోగ నియామకాల పై ఉన్నత స్థాయి అధికారులకు గతం నుండి తెలియపరచటం జరిగిందని కచ్చితంగా త్వరలో హెల్పేర్ల ఉద్యోగాలు కూడా భర్తీ అవుతాయని డివిజనల్ మేనేజర్లు తెలియపరచటం జరిగిందని అన్నారు. ఈ చర్చల కార్యక్రమంలో జీ.కృష్ణ బాబు (పాడేరు),రత్నా దీప (చింతపల్లి),త్రిమూర్తుల రెడ్డి(ఆర్.వి. నగర),సత్యం (నర్సీపట్నం) డివిజనల్ మేనేజర్లతోపాటుగా అసిస్టెంట్ ఎస్టేట్ మేనేజర్స్, ఏ.ఐ.టి.యు.సి. యూనియన్ నాయకులు అమర్,సత్తిబాబు,దేవరాజు,భీమలమ్మ,ఉదయ్,కుమార్, టిసుబాబు,చినప్పన్న,సురేష్,భీమరాజు,తౌడయ్య,నరసింహమూర్తి,కాంతామణి తదితరులు పాల్గొన్నారు.

# త్రిశక్తి దేవాలయ ప్రాంగణం నాగబంధాలు ప్రతిస్టాపన కార్యక్రమం





**కూర్మన్న పాలెం :పెన్ పవర్ , నవంబరు 10**
మహా విశాఖ నగర పాలక సంస్థ 87 వార్డు లక్ష్మీపురం త్రిశక్తి దేవాలయం వద్ద నాగబంధాలు ప్రతిస్టాపనకార్యక్రమలో గాజువాక నియోజకవర్గం వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి , ఏమిలీ జ్వాల సతీ సమేతం గా పాలుగొన్నరు . ఈ కార్యక్రమంలో 87వర్క్ వార్డు అధ్యక్షులు బొడ్డ గోవింద్, గాజువాక నియోజకవర్గ సోషల్ మీడియా ప్రెసిడెంట్ పిన్నింటి సంతోష్, ఆలయ కమిటి సభ్యులు అవిరెడ్డి సూర్యనారాయణ, కర్ణం కనకరావు, కర్ణం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు మండలాల అభివృద్ధి సమస్యల పరిష్కారానికి పి.ఓకు వినతి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 10:**అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి, జాయింట్ కలెక్టర్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ తిరుమణి శ్రీ పూజితను అభ్యుదయ రైతు గడుతూరి రామలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధిలో వెనుకబడిన చింతపల్లి, గూడెం కొత్తవీధి, కొయ్యూరు, జి. మాడుగుల మండలాల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామలక్ష్మి మాట్లాడుతూ, ఈ మండలాలకు ప్రాథమిక సౌకర్యాలు అందించడంలో పాలకులు మరియు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొయ్యూరు మండలంలో చెక్ డ్యామ్‌లు దెబ్బతిన్నాయని, తాగునీటి కొరత, రహదారుల దయనీయ స్థితి కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. గూడెం కొత్తవీధి మండలంలో కూడా రహదారుల పరిస్థితి అత్యంత చెడ్డదిగా ఉందని, ఆర్.వి. నగర్ %-% గూడెం కొత్తవీధి %-% సీలేరు %-% పాలగెడ్డ అంతర్రాష్ట్ర రహదారి దశాబ్ద కాలంగా మరమ్మత్తులు లేక ప్రజలు ప్రయాణించడానికి భయపడుతున్నారని వివరించారు.అలాగే చింతపల్లి మండలంలో తహసీల్దార్ కార్యాలయ భవనం పూర్తి కాలేదని, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి, వైద్యుల నివాసాలు, ప్రతిపాదిత క్రీడా సముదాయం నిర్మాణం నిలిచిపోయాయని తెలిపారు. పర్యాటక ప్రాంతమైన చింతపల్లిలో అతిథి గృహాల లేమి వల్ల పర్యాటకులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. జి. మాడుగుల మండలంలో రహదారులు, చెక్ డ్యామ్‌లు, ప్రాథమిక వసతుల లోపం ప్రజలను తీవ్రంగా బాధిస్తున్నాయని వివరించారు.పై సమస్యలను పరిశీలించి ఈ మండలాల అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని రామలక్ష్మి పి.ఓను కోరారు. ఈ సందర్భంగా ఐటిడిఏపీఓ తిరుమణి శ్రీ పూజిత సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# హౌసింగ్ బిల్లులు మంజూరు చేయాలని గిరిజన సంఘం ఆధ్వర్యంలో మహా ధర్నా

జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యా పరిష్కారం చేస్తామన్న తహసిల్దార్ భాస్కర్ అప్పారావు.

బకాయి బిల్లులు విడుదల చెయ్యకపోతే కలెక్టరేట్ ను ముట్టడిస్తామన్న గిరిజన సంఘం.








**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 10.**మండలంలో గల 23 పంచాయతీల పరిధిలో పిఎం జన్మన్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు బకాయిబిల్లు చెల్లించాలని ఆదివాసి గిరిజన సంఘాల నేతలు ఏం ఏం శ్రీను, నరసయ్య లక్ష్మీపురం పంచాయతీ సర్పంచ్ త్రినాథ్ ల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పరిషత్ అతిధి గృహం నుండి నాలుగు రోడ్ల కూడలి మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు పట్టుకొని మండల తహసిల్దార్ కార్యాలయని ముట్టడించి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పిఎం జన్మన్ గృహ నిర్మాణం లబ్ధిదారులకు బకాయి పడ్డ బిల్లుల తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. గృహ నిర్మాణ లబ్దిదారులకు బిల్లులు చెల్లించటంలో రాష్ట్ర కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. లబ్ధిదారులు గృహాలు నిర్మించుకొని పాత గృహాలు తీసుకొని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అప్పులు చేసి స్లాబ్లు వరకు గృహాలు నిర్మించుకున్నారని, స్లాబ్ లెవెల్ బిల్లులు ప్రభుత్వం చెల్లించకపోవడంతో లబ్ధిదారులు కష్టాలు పడుతున్నారన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం హయంలో నిర్మించిన ఎన్టీఆర్ గృహాలు మొండి గోడలతో దర్శనమిస్తుందని ఆ బిల్లులు కూడ టిడిపి ప్రభుత్వం చెల్లించలే దన్నారు. పిఎం జన్మన్ గృహ నిర్మాణ పనులు పెంచిన డబ్బులు కూడా లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం మంజూరు చేయడం లేదన్నారు. జనరల్ గృహాలు కూడ తక్షణమే రాష్ట్ర కూటమి ప్రభుత్వం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ పాటుబోయి సత్యనారాయణ, గిరిజన సంఘం నాయకులు భీమరాజు, ఐద్వా మండల అధ్యక్షురాలు ఎస్ ఈశ్వరి, సిఐటియు మండల కార్యదర్శి శంకర్రావు, సిపిఎం నాయకులు, 23 పంచాయతీల హౌసింగ్ లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అధిక ఆదాయం కోసం సిల్వర్ ఓక్‌కు ప్రత్యామ్నాయం

కొత్త పంటల సాగుపై కలెక్టర్ సమీక్ష.





**పాడేరు, పెన్ పవర్,నవంబర్ 10:** జిల్లాలో తెగుళ్లు మరియు ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టం జరగకుండా రైతులకు అధిక ఆదాయాన్ని అందించే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్‌లో వ్యవసాయ, డి.ఆర్.డి.ఏ., కాఫీ, డ్వామా, ఆగ్రో కార్పస్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాఫీ తోటలకు నష్టం కలిగిస్తున్న బెర్రీ బోరర్ వంటి తెగుళ్ల బెడదను దృష్టిలో ఉంచుకుని, రైతులను సిల్వర్ ఓక్ చెట్లకు బదులు ఇతర అధిక విలువైన పంటలు వేసేలా ప్రోత్సహించాలన్నారు.

సిల్వర్ ఓక్‌కు ప్రత్యామ్నాయంగా లాభదాయకమైన పంటలు వేయించడం ద్వారా తెగుళ్లు, ప్రకృతి వైపరీత్యాల వల్ల వచ్చే నష్టాన్ని తగ్గించి, రైతులను ఆర్థికంగా బలోపేతం చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. సంవత్సరం మొత్తం ఆదాయం వచ్చేలా అవకాడో, లిచీ, జాక్ ఫ్రూట్, స్వీట్ ఆరంజ్ వంటి పంటలపై దృష్టి పెట్టాలని ఉద్యాన, కాఫీ, ఆగ్రో కార్పస్ శాఖలను ఆదేశించారు. జిల్లాలోని ప్రాథమిక పంటలైన కాఫీ, నల్ల మిరియాల నాణ్యత తగ్గకుండా వాటిలో పోషకాలు పెంచే విధంగా ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని సూచించారు.

రవాణా ఖర్చులు తక్కువగా ఉండే, మార్కెట్‌లో మంచి ధర లభించే పంటలను మాత్రమే ప్రోత్సహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ?వ్యవసాయ, డి.ఆర్.డి.ఏ., డ్వామా శాఖల అధికారులు సమన్వయంతో రైతులకు ప్రత్యామ్నాయ పంటల గురించి అవగాహన కల్పించాలని, భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా పంటల మార్పిడి ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ మేరకు అన్ని నర్సరీలలో ప్రత్యామ్నాయ పంట మొక్కల పెంపకంపై దృష్టి సారించాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.బి.ఎస్. నంద్, డి.ఆర్.డి.ఏ పి.డి. వి. మురళి, డ్వామా ఇంచార్జ్ పి.డి. ఎల్. సీతయ్య, కాఫీ విస్తరణ అధికారి ఈ. రమేష్, ఆగ్రో కార్పస్ మేనేజర్ వి. రజియా తదితరులు పాల్గొన్నారు.

# బిర్సా ముండా జయంతి వేడుకలకు పిలుపు.

.కరపత్రాలు విడుదల చేసిన జిసీసీ డివిజనల్ మేనేజర్ జే,రామారావు.





**గుమ్మలక్ష్మీపురం నవంబర్ 10 పెన్ పవర్.** పార్వతీపురం మన్యం జిల్లా ఆదివాసి సదస్సు%ఄ% సాంస్కృతిక కళా ప్రదర్శనను విజయవంతం చేయండి.బిర్సా ముండా 150 వ జయంతి వేడుకలు 2025 నవంబర్ 15న జరగనున్న ఉత్సవాలు జిల్లాలోని విద్యార్థి,నిరుద్యోగ,మహిళా గిరిజన,సంఘాల నాయకుల పిలుపుమేరకు,సోమవారం నాడు గిరిజన సహకార సంస్థ.జిసిసి,డివిజనల్ మేనేజర్ జె.రామారావు ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకుడు ఇంటి కుప్పల రామకృష్ణ మాట్లాడుతూ.ప్రియమైన ఆదివాసి సోదరీమణులారా భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి వేడుకలు జయప్రదం చేయండి మన హక్కులను మనమే కాపాడుకోవాలి గతంలో నూటికి నూరు శాతం మన ఉద్యోగాల కోసం వండిన జీవో నెంబర్ 3 రద్దయింది.దాని ఫలితమే ఇటీవల డీఎస్సీలో 2025 ఎస్టి పోస్టు ఇతరులకు వెళ్లిపోయాయి,అలాగే ఎల్ టి ఆర్ చట్టం రద్దు చేసేందుకు గిరిజన ఇతరులు సుప్రీంకోర్టులో వేసిన కేసు ఇంకా నడుస్తుంది నేడు రేపో అది కూడా పోతుందని షెడ్యూల్ ఏరియాలో 1.1/2 సెంటు పొజిషన్ పట్టా ఇవ్వండి అని సీఎం ఓటు 2022 జూన్ 14 న ఇచ్చింది.ఇలా ఇవన్నీ ఒక్కొక్కటిగా పోతే 5వ షెడ్యూల్ కోల్పోతే రేపటికి నీ ప్రత్యేక పరిపాలన ప్రత్యేక హక్కులు ప్రత్యేక రక్షణలో ప్రత్యేక భూభాగం కోల్పోతామని ఆయన అన్నారు. ఇలా అనేక చర్యలపై చర్చించడం పోరాడే హక్కు ఎంతైనా ఉందని కావున ఈ కార్యక్రమాన్ని నిజమైన ఆదివాసి గిరిజనులు జయప్రదం చేయాలని,వేదిక గిరిజన భవనం పార్వతీపురం.ఈ కార్యక్రమంలో ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ జనరల్ సెక్రెటరీ.దుక్కా సీతారాం,కొండ గొర్రె జయన్న,పల్లా సురేష్,ఆరిక చంద్రశేఖర్,జట్ట బంగారు రాజు,చెల్లూరు సీతారాం చెల్లూరు సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

# 38వ వార్డులో భారీగా చేరికలు





* జనసేనలోకి వందమంది మహిళలు, యువకులు
* వంశీ కృష్ణ శ్రీనివాస్ సమక్షంలో జనసేన తీర్థం పుచ్చుకున్న బుక్క వీధి కార్యకర్తలు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 10 :** విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే మరియు జనసేన పార్టీ నగర అధ్యక్షులు వంశీ కృష్ణ శ్రీని వాస్ సమక్షంలో 38వ వార్డుకు చెందిన మహి ళలు, యువకులు భారీగా జనసేన పార్టీలో చేరారు.బుక్క వీధికి చెందిన జోగి సంధ్య గారి ఆధ్వర్యంలో సుమారు 100 మంది శివాజిపా లెంలోని జనసేన పార్టీ క్యాంప్ కార్యాలయంలో జనసేన తీర్థం పుచ్చుకున్నారు. వారిలో ధనకు మారి, వరలక్ష్మి, సరోజినీ, సత్య, యల్లాజీ, లక్ష్మి, సింహాచలం, బుజ్జి, అను, రామాలక్ష్మి, ఆదిత్య, పైడమ్మా, దుర్గ, సత్యవతి, ధనలక్ష్మి, రత్న, సింహాద్రి, నాని, రాజేష్, ఎల్లాజీ, వరుణ్, అఖిల్, నరేంద్ర, రాజు, కార్తీక్, లైలా, అరుణ తదితరులు ఉన్నారు.వారందరికీ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి జనసేనలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా జోగి సంధ్య మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గంలో వంశీ కృష్ణ శ్రీనివాస్ గారు చేస్తున్న అభివృద్ధి పనులు, సేవా కార్య క్రమాలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. ఆ ప్రేరణతోనే వివిధ ఏరియాలకు చెందిన ప్రజలు స్వచ్ఛందంగా జనసేనలో చేరుతున్నారు," అని పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేనలో చేరిన ప్రతిఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. దక్షిణ నియోజకవర్గాన్ని మోడల్ నియోజక వర్గంగా తీర్చిదిద్దే దిశగా మరిన్ని అభివృద్ధి పనులు, సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం," అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జనసేన వీరమహిళ చె. శ్రావణి, 38వ వార్డు నాయకులు ఉమామ హేశ్వరరావు, శ్రీకాంత్ తదితర జనసైనికులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశాఖలో అంతర్జాతీయ పారంపర్య నాట్య సమ్మేళనం.



**విశాఖ పెన్ పవర్ నవంబర్ 10:**అంతర్జాతీయ పారంపర్య నాట్య సమ్మేళనం 2026 జనవరి 2 నుండి 4వ తేదీ వరకు విశాఖపట్నం, కళాభారతి ఆడిటోరియంలో ఘనంగా జరుగనుంది. నాట్య కళను ఆదర్శంగా తీసుకున్న నాటరాజ్ మ్యూజిక్ %డ% డాన్స్ అకాడమీ, ద డాన్స్ ఇండియా మ్యాగజైన్ సౌజన్యంతో నిర్వహించబోయే ఈ విశిష్ట నాట్య ఉత్సవంలో దేశ విదేశాలతో పాటు భారతీయ సంప్రదాయ నాట్య కళలు మేళవించనున్నాయి.

ఈ ఉత్సవాలకు చైర్మన్ గా ప్రముఖ కూచిపూడి నాట్యాచార్యులు కళరత్న కె. వి కె వి సత్యనారాయణ. సత్యనారాయణ వ్యవహారిస్తున్నారు.

ఈ సందర్భంగా విశాఖ నృత్య కళాకారుల సమాఖ్య అధ్యక్షులు కన్నం వి రమణారావు అధ్యక్షత న విశాఖపట్నం బాబాపు భవన్ సమావేశమందిరం లో ఏర్పాటు చేసిన సమావేశంలో విశాఖ నగరానికి చెందిన పలువురు నృత్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాట్య ప్రదర్శనలు. వివిధ దేశాలకు చెందిన ప్రఖ్యాత నాట్య కళాకారుల ప్రదర్శనలు.

శిబిరాలు: పేరుప్రఖ్యాత నాట్య గురువుల సహకారంతో ప్రాయోగిక శిక్షణ సెషన్లు.

లెక్చర్లు: సంప్రదాయ నాట్యాల చరిత్ర, ప్రాముఖ్యత, సంస్కృతిక విశ్లేషణపై నిపుణులతో చర్చలు.

ప్యానల్ డిస్కషన్స్: నాట్య కళల పరిరక్షణ, అభివృద్ధిపై ఆలోచనల మార్పిడి.

పేపర్ ప్రెజంటేషన్: సంప్రదాయ నాట్యం ను తెలియజేసే పరిశోధనకారుల ప్రదర్శనలు.

ఎగ్జిబిషన్: నాట్య వస్త్రాలు, అలంకారాలు, నాట్య సంబంధిత కళా వస్తువులు ప్రదర్శన.

పోటీలు: యువ నాట్య ప్రతిభను ప్రోత్సహించేందుకు జాతీయ స్థాయి నాట్య పోటీలు.

క్విజ్:నాట్య విద్యపై ఆసక్తిదాయకమైన క్విజ్ పోటీలు.

సుమారు 2,000 మంది నాట్యకళాకారులతో మహా బృంద నాట్యం: ఎం జి ఎం బీచ్ ప్రాంగణం, వుడా పార్క్, విశాఖపట్నం వద్ద కూచిపూడి, భరతనాట్యం, ఆంధ్రనాట్యం సమూహ నాట్య ప్రదర్శనలు ఉంటాయి.

ఉత్సవ డైరెక్టర్ బత్తిన విక్రమ కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో కూచిపూడి, భరతనాట్య నాట్యాచార్యులు డాక్టర్ పసుమర్తి వెంకటరమణ, పక్కి అరుణ్ సాయి కుమార్, అకెళ్ళ భారతి, మహేష్బాబు, గోపి, వెంకట్, తులసిదాస్, భానురేఖ తదితరులు పాల్గొన్నారు.

కళా ప్రేమికులు, నాట్యాచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు, అన్ని విభాగాల వారు ఈ నాట్య ఉత్సవంలో పాల్గొనేవారు

## మా గ్రామానికి సరిపడా మంచి నీటి ట్యాంక్ కావాలి.

* గ్రామ సర్పంచ్ బొత్తాడ గౌరీ శంకర్.



**గుమ్మలక్ష్మీపురం నవంబర్ 10.పెన్ పవర్.**మండలంలో గల గుమ్మలక్ష్మీపురం గ్రామంలో మంచి నీరు ప్రజలకు అరకొరగా అందుతున్నాయని సోమవారం నాడు గ్రామ సర్పంచ్ బొత్తాడ గౌరీ శంకర్ మీడియాతో అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈ గ్రామానికి మంచి నీరు పూర్తిస్థాయిలో అందించాలంటే సుమారుగా లక్ష లీటర్ల సామర్థ్యమున్నా మంచి నీటి ట్యాంక్ అవసరం ఉందని ప్రస్తుతం ఉన్న 20,000 లీటర్ల సామర్థ్యం కలిగి ఉన్న

ట్యాంక్ ఉన్నప్పటికీ గ్రామానికి సమీష్టంగా మంచినీటి అందడం లేదని అది కూడా శిధిలావస్థలో ఉండడంవల్ల గ్రామానికి సరిపడ్డ నీటి ను సరఫరా అందడం కష్టంగా మారిందని దానిని మరమ్మత్తులు చేసి గ్రామానికి మంచినీటి సరఫరా చేస్తున్నామని అన్నారు.ఈ విషయంపై

సంబంధిత అధికారులను పలుమార్లు ప్రశ్నిస్తుండగా జలజీవన మిషన్లో మీ గ్రామానికి వాటర్ ట్యాంక్ మంజూరు అయిందని టెండర్లు రాలేదు వస్తే పనులు ప్రారంభిస్తామని సంబంధిత అధికారులు చెబుతున్నారని అన్నారు.మంచినీటి ట్యాంక్ ను త్వరగా ప్రారంభించి పూర్తి చేస్తారని గ్రామ ప్రజల తరపున కోరుతున్నానని ఆయన అన్నారు.ు

## డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ సమన్వయంతో శిక్షణా కార్యక్రమం



**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 10 :-** చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో రెండవ సర్టిఫికేట్ కోర్సును ప్రారంభించారు. డేటా అనలిటిక్స్ అంశంపై విద్యార్థులకు శిక్షణ అందించేందుకు ఒంగోలు నుండి శిక్షణ నిపుణుడు కె. శ్రీకృష్ణ తరగతులను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మినుముల శ్రీనివాస పాత్రుడు మాట్లాడుతూ, ఆధునిక యుగంలో డేటా విశ్లేషణకు ఉన్న ప్రాధాన్యతను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఇలాంటి ప్రాక్టికల్ కోర్సుల్లో పాల్గొనడం భవిష్యత్ ఉద్యోగ అవకాశాలకు దోహదం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఎం.ఉష కోఆర్డినేటర్ డాక్టర్ రమణ, సర్టిఫికేట్ కోర్స్ కన్వీనర్ వంతల ఈశ్వరరావు, కో-కన్వీనర్ శ్రీనివాసరాజు, అధ్యాపకులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో వీధిదీపాలు పంపిణీ చేసిన అరకు ఎంపీ, ఎమ్మెల్యే, జెడ్పీ చైర్పర్సన్







**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 10.**ముంచంగిపుట్టు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో అరకు ఎంపీ డాక్టర్ గుమ్మ తనుజరాణి, అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర స్ట్రీట్ లైట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అరకు ఎంపీ మాట్లాడుతూ.. ఎలక్షన్లో ఇచ్చిన హామీ మేరకే అరకు, పాడేరు అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎంపీ నిధుల నుండి ప్రతి మండలానికి 14 నుంచి 15 లక్షల రూపాయలు కేటాయించి, 250 నుండి 280 స్ట్రీట్ లైట్ లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అరకు ఎమ్మెల్యే మత్స్యలింగం మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతంలో సరైన విద్యుత్ సౌకర్యం లేని కారణంగా అనేక ఇబ్బందులు ఉన్నాయని, ఎంపీ నిధుల నుండి అరకు నియోజకవర్గంలో స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. అనంతరం జడ్పీ చైర్పర్సన్ సుభద్ర మాట్లాడుతూ.. ఎంపీ నిధుల నుండి ముంచంగిపుట్టు మండలానికి స్ట్రీట్ లైట్లు ఏర్పాటుకు కృషి చేసిన ఎంపీ తనుజరాణికు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విధ్వంస పాలన కొనసాగిస్తుందని, పేదలకు విద్య వైద్యం అందని ద్రాక్షగా మారిందన్నారు. దీంతోనే కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టి రాష్ట్ర గవర్నర్ కు వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నివేదిక సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు పాల్గొన్నారు.

## పెదగూడ సర్పంచ్ ను పరామర్శించిన ఎంపీ తనూజారాణి, ఎమ్మెల్యే మత్స్యలింగం



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబరు 10.**మండలంలో గల పెదగూడ పంచాయతీ సర్పంచ్ మండి బాబురావు గత కొన్ని నెలలుగా అనారోగ్యానికి గురయ్యి ఇంటి వద్ద ఉన్న విషయం తెలుసుకున్న అరకు ఎంపీ డాక్టర్ గుమ్మా తనుజారాణి, అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం పరామర్శించారు. సోమవారం సర్పంచ్ బాబురావు స్వగ్రామమైన గూడమాలిపుట్టు గ్రామానికి అరకు ఎంపీ డాక్టర్ గుమ్మ తనూజారాణి, అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఇంటివద్ద వెళ్లి ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎప్పుడు పార్టీ తోడుగా ఉంటుందని ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమకు సంప్రదించాలని ధైర్యంగా ఉండాలని వారు అన్నారు. వైద్యాధికారులు సూచనల మేరకు మందులు వాడాలని, కోలుకోవాలని ఆమె పలు సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు పద్మారావు, వైసీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## రేగిడి పీహెచ్సీలో గర్భిణీల ఆరోగ్యంపై తనిఖీలు...





**గుమ్మలక్ష్మీపురం నవంబర్10. పెన్ పవర్.** మండలం లోవముతా రేగిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సుమారు 120 మంది గర్భిణీలకు పీహెచ్సీ వైద్యులు రాజ్ మనోహర్.ఆధ్వర్యంలో హెల్త్ చెకప్ లు చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ.పిఎంఎస్ఎంఎలో భాగంగా ప్రతినెల మొదటి వారంలో గర్భిణీల ఆరోగ్యంపై తనిఖీలు చేస్తున్నామని,వారి ఆరోగ్య పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించి తీసుకోవలసిన జాగ్రత్తలను వారికి తెలియజేస్తామని వైద్యులు తెలిపారు.అలాగే రక్తహీనత,బరువు తగ్గడం,తదితర సమస్యలు ఉన్న వారిని గుర్తించి వారికి తగిన మందులను అందజేస్తామని,తీసుకోవలసిన పౌష్టిక ఆహారాన్ని,చేయవలసిన యోగ తదితర అంశాలను వివరిస్తామని పోషకాహార లోపం వారి ఇళ్ల వద్ద పోషకాహార లోపం అయితే అలాగే పర్యవేక్షణలోపమైన అత్యవసరమైతే మండలంలో వైటిసి కు తరలించి అనుక్షణం వైద్యుల పర్యవేక్షణలో ఉంచుతామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆసాలు పాల్గొన్నారని వైద్యులు తెలిపారు.

# రాళ్లవాగులో వజ్రాల వేట

**కర్నూలు, నవంబర్ 10, పెన్ పవర్:** వర్షాకాలం ప్రారంభం అయితే చాలు ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ జిల్లాల్లో వజ్రాల వేట మొదలవుతుంది. తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ఎక్కడెక్కడి నుంచో జనాలు తరలి వస్తుంటారు. రోజుల తరబడి పొలాల్లో కూర్చుని వజ్రాల కోసం గాలిస్తుంటారు. ప్రతి సంవత్సరం కొందరికైనా వజ్రాలు దక్కుతాయి. దక్కని వారు.. వచ్చే సంవత్సరం చూసుకుందాం అని వెళ్లిపోతారు. ఇప్పుడు ఈ జాబితాలోకి మరో ప్రాంతం చేరింది. అక్కడ వజ్రాలు దొరుకుతున్నాయంటూ సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగుతుండటంతో.. జనాలు తండోపతండాలుగా అక్కడకు తరలి వస్తున్నారు. మరి నిజంగానే అక్కడ వజ్రాలు దొరుకుతున్నాయా అంటే..ఆంధ్రప్రదేశ్‌లోని నల్లమల అడవిలో పారే రాళ్లవాగు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఇక్కడ వజ్రాలు దొరుకుతున్నాయంటూ ప్రచారం సాగుతుండటంతో.. రాళ్ల వాగు కాస్త వజ్రాల వాగుగా మారింది. మరి నిజంగానే ఇక్కడ వజ్రాలు దొరుకుతున్నాయా అంటే.. ఇప్పటి వరకు డైమండ్స్ దొరికిన వాళ్లు ఒక్కరు కూడా లేదు. కానీ సోషల్ మీడియాలో ప్రచారం చూసి స్థానిక ప్రాంత ప్రజలు, పేదలు, కూలీలు తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడం కోసం రాళ్ల వాగు వద్దకు తరలి వస్తున్నారు. ఈ వాగులో వజ్రాల కోసం వేట కొనసాగుతుండటంతో రాళ్లవాగు ఇప్పుడు ఉమ్మడి కర్నూలు జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ రాళ్ల వాగు.. మహానంది మండలంలోని గాజులపల్లె గ్రామ సమీపంలో.. నల్లమల అడవిలో ఉన్న పురాతన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం కింది భాగంలో ప్రవహిస్తూ ఉంటుంది. అయితే ఈస్వామి వారి కళ్యాణం సందర్భంగా వజ్రాలతో తలంబ్రాలు పోశారని స్థానికులు నమ్ముతారు. ఈ వజ్రాలు కాస్త.. ఆలయం క్రింద భాగంలో ప్రవహించే రాళ్లవాగులో కలిశాని.. అందుకే ఇక్కడ వజ్రాలు దొరికేందుకు అవకాశం ఉంది అంటున్నారు. అలానే ఈ రాళ్ల వాగును వజ్రాల వాగుగా పిలుస్తున్నారు. గత కొన్నేళ్లుగా ఈ వాగులో వజ్రాలు లభ్యమవుతున్నాయనే ప్రచారం ఉండేది. దీంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వజ్రాల మీద ఆశతో.. వాగు వెతుకుతున్నారు. అయితే ఎవరికి ఏ వజ్రం దొరకలేదని చెబుతున్నారు. కేవలం సుద్దరాళు మాత్రమే లభిస్తున్నాయని తెలుస్తోంది. ఈ ప్రాంతం.. గాజులపల్లె రైల్వే స్టేషన్‌కు సమీపంలోనే ఉండటం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఉండటంతో మహిళలు కూడా ఎక్కువ సంఖ్యలో వస్తున్నారు. ఎవరికైనా వజ్రం దొరికిందని అనుమానం కలిగితే.. దానిని పరీక్షించేందుకు అక్కడే కొందరు వ్యక్తులు పరికరాలతో పరీక్షిస్తున్నారు. అయితే గతంలో ఒక్క రాయి పరీక్షించేందుకు 10 రూపాయలు తీసుకుంటే, ఇప్పుడు రూ.30 తీసుకుంటున్నారు. ఇక్కడ వజ్రాలు అయితే దొరకడం లేదు కానీ.. హోటళ్లు, కూల్ డ్రింక్ షాపులు, ఐస్ క్రీములు అమ్మే బండ్లకు మాత్రం మంచి వ్యాపారం జరుగుతోంది.

# పర్యాటకం కోసం హోమ్ స్టే...

**తిరుపతి, నవంబర్ 10, పెన్ పవర్:** పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హోమ్‌స్టే విధానాన్ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. దీని ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు.. పర్యాటకులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వసతి కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగా ఔత్సాహికులు హోమ్ స్టేలు ఏర్పాటు చేసుకుని స్వయం ఉపాధి పొందేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఈ మేరకు హోమ్ స్టే ఏర్పాటు చేయడానికి సంబంధించిన మార్గదర్శకాలు జారీ చేసింది.రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. అందులో భాగంగా అనేక చర్యలు తీసుకుంటోంది. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ పుణ్య క్షేత్రాలు, పర్యాటక ప్రాంతాల్లో.. సామాన్య పర్యాటకులకూ తక్కువ ఖర్చుతో నాణ్యమైన వసతి కల్పించేందుకు ప్రభుత్వం హోమ్‌స్టే విధానం తీసుకొచ్చిన విషయం తెలిసిందే. స్థానికులతో కలిసి సొంతింట్లో ఉన్న అనుభూతిని పర్యాటకులకు కల్పించడమే లక్ష్యంగా ఈ విధానాన్ని ప్రభుత్వం తీసుకొచ్చింది. దీని ద్వారా గిరిజన, గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ విధానం అమలులో భాగంగా ఔత్సాహికులు హోమ్ స్టేలను ఏర్పాటు చేసుకునేలా దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. అందుకు సంబంధిచిన మార్గదర్శకాలు జారీ చేసింది.పర్యాటక శాఖ మార్గదర్శకాల ప్రకారం.. హోమ్ స్టే ఏర్పాటు చేయాలనుకునే ఇంటి యజమానులు.. అక్కడే నివాసం ఉండాలి. వారు.. తమ ఇంట్లో కనీసం ఒకటి.. గరిష్ఠంగా ఆరు గదులను పర్యాటకులకు అద్దెకు ఇవ్వొచ్చు. ఇంట్లో కనీస వసతులు.. సురక్షిత మంచినీరు వంటివి అందుబాటులో ఉండాలి. శుభ్రమైన పరిసరాలు, టాయిలెట్లు ఉండాలి. ఏసీ, టీవీ, ఇంటర్నెట్, ఫర్నిచర్ వంటి వసతులతో పాటు పార్కింగ్ ప్రదేశం కూడా ఉండాలి. హోమ్ స్టేలకు వచ్చిన పర్యాటకుల వివరాలు (గుర్తింపు కార్డులు, పాస్‌పోర్ట్) నమోదు చేసుకోవాలి. అవసమైనప్పుడు అధికారులు తనిఖీలు చేసేందుకు వీలుగా అందుబాటులో ఉండేలా చూసుకోవాలి.పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించారు. ఈ నేపథ్యంలో హోమ్‌స్టే విధానానికి త్వరితగతిన అనుమతులు లభించే అవకాశం ఉంది. ఆసక్తిగల ఇంటి ఓనర్లు దరఖాస్తు చేసుకునే సమయంలో.. గుర్తింపు, చిరునామా, ఆస్తి యాజమాన్య పత్రాలు, స్థానిక సంస్థల నుంచి నిరభ్యంతర పత్రం తదితర వివరాలు సమర్పించాలి. ఈ మేరకు సంబంధిత (%ష్ట్రశీఎవర్ఝఎం.ఝస్త్రఉఅస్త్ర.ఖజూ. స్త్రశీజ.ఱఅ%) వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. స్థానిక పర్యాటక శాఖ అధికారులను కలిసి వివరాలు తెలుసుకోవచ్చు.దరఖాస్తు తర్వాత ఆంధ్రప్రదేశ్ టూరిజం అధికారులు ఇంటిని తనిఖీ చేస్తారు. అనంతరం అప్రూవల్ సర్టిఫికెట్ ఇస్తారు. ఆ తర్వాత లైసెన్స్ మంజూరు చేస్తారు. లైసెన్స్ వచ్చిన తర్వాత.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాల ప్రకారం వసతులు కల్పించాలి. కాగా, అరకు, విశాఖపట్నం, కోనసీమ, విజయవాడ, తిరుపతి ప్రాంతాల్లో.. గిరిజన, వారసత్వ, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో హోం స్టేలను అభివృద్ధి చేయడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ముఖ్యంగా పల్నాడు జిల్లాలో ఇప్పటికే దాదాపు 30 పర్యాటక కేంద్రాలను అధికారులు గుర్తించారు. అందులో అమరావతి ఆలయం, బౌద్ధ స్తూపం, కొండవీడు, కోటప్పకొండ, నాగార్జునకొండ, సత్రశాల, దైద, ఎత్తిపోతల తదితర ప్రాంతాలు ఇన్నాయి.=

# జనసేన సోషల్ మీడియా ఖాతాలు హ్యాక్

**గుంటూరు, నవంబర్ 10, పెన్ పవర్:**
రాజకీయ పార్టీలకు, ప్రముఖులకు సంబంధించిన ట్విట్టర్ ఖాతాలు, ఫేస్‌బుక్ అకౌంట్లు పలు సందర్భాల్లో హ్యాకింగ్‌కు గురవుతున్న విషయం తెలిసిందే. బాధితుల్లో అనేక మంది సెలబ్రెటీలు కూడా ఉన్నారు. అయితే, తాజాగా.. జనసేన పార్టీ ట్విట్టర్ అకౌంట్ హ్యాకర్ల బారినపడింది. ఎప్పుడూ జనసేన పార్టీకి సంబంధించిన, పవన్ కల్యాణ్ ప్రోగ్రాంలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు కనిపించే ఈ ట్విటర్ ఖాతాలో.. ఇన్వెస్ట్‌మెంట్స్, ట్రేడింగ్స్‌కు సంబంధించిన రీ ట్వీట్స్ కనిపించడంతో ఫాలోవర్లు అవాక్కయ్యారు.జనసేన పార్టీ అధికారిక ఎక్స్ (గతంలో ట్విటర్) హ్యాండిల్ హ్యాకింగ్‌కు గురైంది. ఈ ఘటన వెలుగులోకి రాగానే పార్టీ నాయకత్వం అప్రమత్తమైంది. సైబర్ క్రైం అధికారులను సంప్రదించినట్లు తెలుస్తోంది. ఖాతా పునరుద్ధరణ కోసం సాంకేతిక బృందం చర్యలు చేపట్టినట్లు సమాచారం. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు జనసేన పార్టీ ట్విట్టర్ ఖాతా సైబర్ నేరగాళ్ల ఆధీనంలోనే ఉంది.నిత్యం పొలిటికల్ పోస్టులు కనిపించే జనసేన హ్యాండిల్లో హ్యాకింగ్‌కు గురైన తర్వాత ఇన్వెస్ట్ మెంట్స్, ట్రేడింగ్స్ సంబంధించిన రీ ట్వీట్ చేసిన పోస్టులు దర్శనమిస్తున్నాయి. ఇది చూసిన పార్టీ అభిమానులు, శ్రేణులు ఒక్కసారిగా షాక్ అయ్యారు. ఈ హ్యాకింగ్ ఘటనపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇదిలాఉంటే.. గత ఏడాది ఎన్నికల సమయంలోనూ జనసేన పార్టీకి సంబంధించిన అధికారిక యూట్యూబ్ ఛానల్ హ్యాకయిన విషయం తెలిసిందే. ఆ సమయంలో పార్టీకి సంబంధించిన వీడియోలు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సభలు, సమావేశాలు ఉండటంతో పార్టీ యూట్యూబ్ ఛానల్ ఫుల్ యాక్టివ్ గా ఉన్న సమయంలో ఈ సంఘటన జరిగింది. ఆ సమయంలో ఆ యూట్యూబ్ ఛానల్ లో జనసేన పార్టీకి చెందిన వీడియోలను తొలగించిన హ్యాకర్లు.. బిట్ కాయిన్ వీడియోలు అప్లోడ్ చేశారు. జనసేన యూట్యూబ్ ఛానల్ పేరు తొలగించి.. మైక్రో స్ట్రాటజీ అని పేరు మార్చేశారు. తాజాగా.. ఇప్పుడు జనసేన ట్విట్టర్ ఖాతా హాక్ కావడం చర్చనీయాంశంగా మారింది.

# జనంలోనే జగన్



**విజయవాడ, నవంబర్ 10, పెన్ పవర్:**
వైసీపీ అధినేత వైఎస్ జగన్ పర్యటనలకు మంచి స్పందన లభిస్తుండటంతో ఇక ప్రజల్లో ఉండాలని జగన్ ను నేతలు కోరుతున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఎన్నికలు జరిగి రెండేళ్లు కావస్తుండటంతో వైసీపీకి హనీమూన్ పీరియడ్ ముగిసిందంటున్నారు. ఇప్పుడు కూడా అడపా దడపా వచ్చి ప్రజలను కలుసుకోవడం బాగా లేదని కొందరు వైసీపీ సీనియర్ నేతలే అభిప్రాయపడుతున్నారు. బెంగళూరు నుంచి మకాం మార్చేసి జగన్ తాడేపల్లిలోనే ఉంటూ నిత్యం ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండేలా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచిస్తున్నారు. అప్పుడే క్షేత్రస్థాయిలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, ప్రస్తుతం పాజిటివ్ వేవ్ ఉన్న కారణంగా జగన్ దానిని చెడగొట్టుకునే ప్రయత్నం చేయవద్దని కూడా సూచిస్తున్నారు.మరొకవైపు త్వరలోనే ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలకు దూరంగా వైసీపీ ఉంటుందన్న ప్రచారాన్ని పార్టీ నేతలు ఖండిస్తున్నారు. గెలిచినా, ఓటమి పాలయినా స్థానిక సంస్థల ఎన్నికల బరిలో ఉంటామని చెబుతున్నారు. పోటీ లేకుండా చేసి ఎన్నికలను ఏకగ్రీవం చేయడం వల్ల టీడీపీకి అదనపు బలం తమకు తామే సమకూర్చినట్లవుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. జగన్ కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను బరిలోకి దింపి తాడోపేడో తేల్చుకోవాలన్న ఉద్దేశ్యంతో ఉన్నారు. లేకుంటే ద్వితీయ శ్రేణి నేతలు నీరుగారిపోతారని, క్యాడర్ కూడా పార్టీకి దూరమవుతుందన్న భావనలో జగన్ ఉన్నారు. అందుకోసమే ఇక జనంలోనే ఉండాలని జగన్ కూడా భావిస్తున్నారు.. సమస్యల వారీగా జిల్లాల పర్యటన చేయాలని ఆయన భావిస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఏదో ఒక సమస్య మీద ప్రతి జిల్లాలో నెలకు రెండు రోజుల పాటు టూర్ చేయాలన్న ప్లాన్ లో జగన్ ఉన్నారని తెలిసింది. స్థానిక సంస్థల ఎన్నికలు జనవరి నెలలో జరిగే అవకాశముండటంతో అందుకు రెండు, మూడు నెలల కూడా సమయం లేకపోవడంతో ఇక జిల్లాల పర్యటనకు జగన్ రెడీ అవుతున్నారని పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తుంది. ఈ పర్యటనలతో పార్టీలో హైప్ రావడమే కాకుండా జనంలో కూడా జగన్ ఉన్నారన్న సంకేతాలు వెళతాయని, అధికార పార్టీ అక్రమ అరెస్ట్ లు కూడా ఎండగట్టే అవకాశముంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. టూర్ షెడ్యూల్ ను సిద్ధం చేయాలని పార్టీ నేతలను జగన్ కోరినట్లు తెలిసింది. ఇక 2027లో రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేయడానికి కూడా సిద్ధమయ్యారు. ఇందుకోసం ఆయన ముందుగా జిల్లాలు తిరిగి క్యాడర్ ను, లీడర్లను మోటివేట్ చేయనున్నారని తెలిసింది.

# 48 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు



**విజయవాడ, నవంబర్ 10, పెన్ పవర్:** టీడీపీ ఎమ్మెల్యేల్లో 48 మంది పూర్తిగా దారి తప్పారని చంద్రబాబునాయుడు గుర్తించారు. ఎన్నిసార్లు చెప్పిన వికపోవడంతో నోటీసులు జారీ చేయాలని నిర్ణయించుకున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనకపోవడం, ప్రవర్తనలో లోపాలు ఉన్న 48 మంది ఎమ్మెల్యేలకు వెంటనే నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. తీరు మారకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశమైన సీఎం, పెన్షన్ల పంపిణీ, సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత వంటి కార్యక్రమాలపై సమీక్షించారు. ప్రజల సమస్యలను పరిష్కారానికి ఎమ్మెల్యేలు ఎంత మంది అందుబాటులో ఉంటున్నారో తెలుసుకున్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాల పరిమితి తీరిపోయే వరకూ పంపిణీ చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పెన్షన్ల పంపిణీ, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసే కార్యక్రమాల్లో 48 మంది ఎమ్మెల్యేలు పాల్గొనకపోవడం సీఎం దృష్టికి వచ్చింది. బ్యాక్ ఆఫీసు, ప్రోగ్రాం కమిటీకి ఆదేశాలు జారీ చేస్తూ, ఆ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చి వివరణ కోరాలని సూచించారు. వివరణ సంతృప్తికరంగా లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేదల సేవలో భాగంగా పెన్షన్ల పంపిణీలో మంత్రులు, ఎమ్మెల్యేలు తప్పకుండా పాల్గొనాలని సీఎం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని, కార్యకర్తలు, ప్రజలతో మాట్లాడాలని సూచించారు. టీడీపీ కార్యకర్తలకు ఇన్సురెన్స్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో కూడా ఎమ్మెల్యేలు తప్పకుండా పాల్గొనాలి. పనిచేసిన వారందర్నీ కలుపుకుని వెళ్లాలన్నారు. ప్రతి శుక్రవారం నియోజకవర్గ టీడీపీ కార్యాలయాల్లో జరిగే ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాల్గొనాలి. పాల్గొనకపోతే పార్టీ కేంద్ర కార్యాలయం వివరణ తీసుకోవాలి ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు గతంలో కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోందన్నారు. పేదలకు ఎన్నోకష్టాల్లో ఉంటే సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకుంటారు. వారికి మంజూరు అయిన డబ్బులు కూడా ఇవ్వడానికి ఎమ్మెల్యేలకు తీరిక లేకపోతే ఇక వారికి ప్రజా సేవ చేయడానికి అర్హత ఏముంటుందన్న ప్రశ్నలు వస్తున్నాయి. సీఎం ఆర్ఎఫ్ చెక్కులకు మూడు నెలల పరిమితి ఉంటుంది. ఇష్యూ చేసిన తేదీ నుంచి మూడు నెలల పాటు చెక్కులు పంపిణీ చేయకపోవడం వల్ల అవి తిరిగి వస్తున్నాయి . కొత్తగా చెక్కులు జారీ చేయాల్సిన పరిస్థితి వస్తోంది. ఇది సీఎంను అసహనానికి గురి చేసింది. ఇప్పటి వరకూ చూశామని ఇక పనితీరు మార్చుకోకపోతే పక్కన పెట్టాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది.

**కొలిక్కొ తిరువూరు వివాదం...**

తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస రావు, ఎంపీ కేశినేని చిన్ని మధ్య వివాదం చెలరేగిన సంగతి తెలిసిందే. ఇద్దరు నేతలు ఒకరిపై ఒకరు తీవ్ర ఆరోపణలు చేసుకున్నారు. ఓపెన్ గానే విమర్శలు గుప్పించుకున్నారు. ఇరువురు నేతలు మీడియాకు ఎక్కి రచ్చ రచ్చ చేశారు. వీరి మధ్య వివాదం టీడీపీలో పెను దుమారమే రేపింది. దీంతో సీఎం చంద్రబాబు ఫుల్ సీరియస్ అయ్యారు. వీరి వ్యవహారంపై ఆరా తీశారు. అసలేం జరిగిందో తెలుసుకోవాలని , దీనిపై తనకు పూర్తి నివేదిక సమర్పించాలని
టీడీపీ క్రమశిక్షణ కమిటీని ఆదేశించారు చంద్రబాబు.ఆయన ఆదేశాలతో రంగంలోకి దిగింది టీడీపీ క్రమశిక్షణ కమిటీ. వర్ల రామయ్య, కొనకొళ్ల నారాయణ, పంచుమర్తి అనురాధ నేతృత్వంలోని ఈ కమిటీ.. నేతల మధ్య వివాదంపై ఆరా తీసింది. ఇరువురి నుంచి వివరణ తీసుకుంది. తిరువూరులో స్థానిక పరిస్థితులపైనా ఆరా తీశారు. ఈ అంశంపై నివేదిక రూపొందించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేశారు. ఆ నివేదికలో ఏముంది? అనేది ఉత్కంఠగా మారింది. నివేదిక పరిశీలించిన తర్వాత సీఎం చంద్రబాబు నిర్ణయం ఏ విధంగా ఉండనుంది, ఎవరిపైన చర్యలు ఉంటాయి అనేది పార్టీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.కాగా, తిరువూరు ఎమ్మెల్యే టికెట్ కోసం ఎంపీ కేశినేని చిన్ని 5 కోట్లు తీసుకున్నారని ఎమ్మెల్యే కొలికపూడి తీవ్ర ఆరోపణలు చేశారు. దీనికి ఘాటుగానే బదులిచ్చారు కేశినేని శివనాథ్. వైసీపీ కోవర్ట్ అంటూ కొలికపూడిపై ఎదురుదాడికి దిగారాయన.

# ఎన్ హెచ్ 65 గేమ్ ఛేంజర్ కాబోతోందా

**విజయవాడ, నవంబర్ 10, పెన్ పవర్:**
ఏపీలో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటోంది. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ఆసక్తి చూపించటం, మౌలిక వసతుల ప్రాజెక్టుల నిర్మాణం వంటి కారణాలతో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటోంది. మరోవైపు విజయవాడ మచిలీపట్నం జాతీయ రహదారిని ఆరు వరుసలుగా విస్తరించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీంతో విజయవాడ శివారు ప్రాంతమైన ఉయ్యూరు వంటి చోట్ల భూములకు డిమాండ్ పెరుగుతోందని.. రియల్ ఎస్టేట్ వర్గాలు చెప్తున్నాయి. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ రంగానికి జాతీయ రహదారి విస్తరణ గేమ్ ఛేంజర్ అవుతుందని అంచనా వేస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఏపీలో అనేక మౌలిక వసతుల ప్రాజెక్టుల నిర్మాణంలో వేగం పెరిగింది. కేంద్రంలోని ఎన్డీఏ సర్కారులో టీడీపీ, జనసేన పార్టీలు కీలక భాగస్వామ్యులుగా ఉండటంతో రాష్ట్రంలోని జాతీయ రహదారులు, రైల్వే లైన్ల నిర్మాణంలో కేంద్రం నుంచి రాష్ట్రానికి తగిన మద్దతు లభిస్తోంది. మరోవైపు మౌలిక వసతుల ప్రాజెక్టుల నిర్మాణంతో ఏపీలోని కొన్ని ప్రాంతాల్లో భూముల ధరలకు రెక్కలు వస్తున్నాయి. రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటూ ఉండటంతో .. ఆయా ప్రాంతాల్లో భూములకు మంచి డిమాండ్ వస్తోంది. తాజాగా విజయవాడ- మచిలీపట్నం జాతీయ రహదారి (%చీ华% -65) విస్తరణపై అధికారులు దృష్టి సారించారు. విజయవాడ మచిలీపట్నం జాతీయ రహదారిని ఆరు వరుసలుగా విస్తరించాలని ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటికే కన్సల్టెన్సీ సంస్థ సమగ్ర ప్రాజెక్టు నివేదిక కూడా రూపొందించింది.అయితే విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారి విస్తరణ పనులు పట్టాలెక్కితే విజయవాడ శివారు ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ పుంజుకుంటుందని రియల్ ఎస్టేట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ముఖ్యంగా ఉయ్యూరు లాంటి ప్రాంతాలలో రియల్ ఎస్టేట్ పుంజుకోవడానికి ఈ ప్రాజెక్టు గేమ్ ఛేంజర్ అవుతుందని చెప్తున్నాయి. పరిశ్రమలు విస్తరించడం, మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో ఈ ప్రాంతంలో ఆస్తి విలువలు పెరుగుతాయని, ఇళ్లకు డిమాండ్ ఏర్పడుతుందని.. అలాగే ఈ ప్రాంత జీవనశైలిలోనూ మార్పులు వచ్చే అవకాశాలు ఉందంటున్నారు.ప్రస్తుతం విజయవాడ మచిలీపట్నం జాతీయ రహదారి -65 ముఖ్యమైన మార్గంగా ఉంది. విజయవాడను పోర్టు సిటీ అయిన మచిలీపట్నంతో .
కలిపే రహదారి ఇదే. అయితే పరిశ్రమలు, లాజిస్టిక్స్, వాణిజ్యం పెరిగే కొద్దీ, ఈ రహదారిపై వాహనాల రాకపోకలు పెరిగాయి. దీంతో ఈ రహదారిని ఆరు వరుసలుగా విస్తరించారని ప్రణాళికలు రూపొందిస్తున్నారు. దీంతో వాహనాల రాకపోకలు ఇబ్బందులు ఉండవని, ప్రయాణం మరింత వేగంగా, సౌకర్యవంతంగా మారుతుందని అభిప్రాయపడుతున్నారు.ఈ ప్రాజెక్టు పట్టాలెక్కితే ఈ కారిడార్ వెంబడి ఖరీదైన విల్లాలు, కమర్షియల్ హబ్స్, నివాస ప్రాంతాలు ఏర్పాటయ్యే అవకాశాలు ఉన్నాయి.దీంతో విజయవాడ మచిలీపట్నం జాతీయ రహదారి విస్తరణ కారణంగా ఉయ్యూరు వంటి ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ బూమ్ వస్తుందని అంచనా వేస్తున్నారు. ఈ ప్రాంతంలో మౌలిక వసతుల నిర్మాణం, పారిశ్రామిక అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయని.. ఈ నేపథ్యంలో భూములకు మంచి డిమాండ్ ఏర్పడుతుందని చెప్తున్నారు.

# బ్రిస్బేన్ నుంచి కోల్‌కతాకు టీమిండియా.. రెండు నెలలుగా ఇంటిముఖం చూడని గిల్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియాతో టెస్ట్ సిరీస్ ముగిసిన తర్వాత టీమిండియా గ్యాప్ లేకుండా సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్ కు సిద్ధమవుతోంది. సౌతాఫ్రికా మూడు ఫార్మాట్ లు ఆడడానికి ఇండియాలో పర్యటిస్తుంది. ఈ సుదీర్ఘ టూర్ లో సౌతాఫ్రికాతో రెండు టెస్టులు, మూడు వన్డేలు, ఐదు టీ20 మ్యాచ్ లు జరుగుతాయి. ఇందులో భాగంగా మొదట టెస్ట్ సిరీస్ జరగనుంది. శుభమాన్ గిల్ భారత జట్టుకు కెప్టెన్ గా వ్యవహరించనున్నాడు. నవంబర్ 14 నుంచి సౌతాఫ్రికాతో జరగనున్న రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం భారత టెస్ట్ జట్టు సోమవారం (నవంబర్ 10) కోల్‌కతాకు చేరుకుంది. టీమిండియా కెప్టెన్ శుభమాన్ గిల్ భారత జట్టుకు కెప్టెన్ గా వ్యవహరించనున్నాడు. ఆస్ట్రేలియాతో చివరి టీ20 ముగించుకున్న టీమిండియా బ్రిస్బేన్ నుంచి నేరుగా కోల్‌కతా చేరుకుంది. ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 సిరీస్ జట్టులో భాగమైన టీమిండియా ప్లేయర్స్ శుభమాన్ గిల్, జస్‌ప్రీత్ బుమ్రా, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఈ లిస్ట్ లో ఉన్నారు. వీరందరూ ఆదివారం (నవంబర్ 9) సాయంత్రం నేతాజీ సుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. నవంబర్ 14 నుంచి 18 వరకు తొలి టెస్ట్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో జరగనుంది. నవంబర్ 22 నుంచి 26 వరకు గౌహతి వేదికగా బర్సపారా క్రికెట్ స్టేడియంలో రెండో టెస్ట్ జరుగుతుంది. ఇప్పటికే ఈ సిరీస్ కోసం ఇరు జట్ల స్క్వాడ్ లను ప్రకటించారు.

టీమిండియా టెస్ట్, వన్డే కెప్టెన్ శుభమాన్ గిల్ ప్రస్తుత ప్రపంచ క్రికెట్ లో మోస్ట్ బిజీ ప్లేయర్ గా మారుతున్నాడు. ఈ ఏడాది టీమిండియా టెస్ట్, వన్డే పగ్గాలు గిల్ కు అప్పగించిన బీసీసీఐ.. ఈ యువ బ్యాటర్ కు పెద్ద బాధ్యతను అప్పజెప్పింది. మూడు ఫార్మాట్ లు ఆడాల్సి రావడంతో గిల్ కు కష్టంగా మారుతుంది. రెస్ట్ లేకుండానే మూడు ఫార్మాట్ లు ఆడుతున్నాడు. ఆసియా కప్ ఫైనల్ ఆడిన గిల్ రెండు రోజుల గ్యాప్ ఆ మరుసటి
రోజే స్వదేశంలో వెస్టిండీస్ తో టెస్ట్ సిరీస్ కోసం ఇండియాకు వచ్చాడు. మంగళవారం (అక్టోబర్ 14) వెస్టిండీస్ తో టీమిండియా టెస్ట్ మ్యాచ్ గెలిచింది.
ఆ తర్వాత గ్యాప్ లేకుండా ఆస్ట్రేలియా వన్డే, టీ20 సిరీస్ కోసం బుధవారం (అక్టోబర్ 15) ఆస్ట్రేలియా పయనం అయింది. ఆస్ట్రేలియాతో చివరి టీ20 ముగిసిన తర్వాత సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్ కోసం నేరుగా కోల్‌కతా చేరుకున్నాడు. రెండు నెలలుగా గిల్ ఇంటి ముఖం కూడా చూడలేదంటే ఎంత బిజీ ప్లేయర్ అనే విషయాన్ని అర్థం చేసుకోవచ్చు. గిల్ కెప్టెన్ కావడంతో మూడు ఫార్మాట్ లు ఆడాల్సిందే. అన్ని ఫార్మాట్ లు ఆడడం గిల్ కు కాస్త ఇబ్బంది కలిగించే విషయమే. వన్డే, టీ20 ఫార్మాట్ లో కెప్టెన్సీ చేస్తున్న గిల్.. టీ20ల్లో వైస్ కెప్టెన్ గా వ్యవహరిస్తున్నాడు.

# RRకు శాంసన్ గుడ్ బై.. పరాగ్‌కు నో ఛాన్స్.. రాజస్థాన్ కెప్టెన్సీ రేస్‌లో మరో వికెట్ కీపర్



**హైదరాబాద్ పెన్ పవర్:** డిసెంబర్ 15న ఐపీఎల్ 2026 మినీ ఆక్షన్ జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మినీ వేలంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇప్పటి నుంచే ఫ్రాంచైజీలు తమ ప్లేయర్ల రిటెన్షన్, రిలీజ్ జాబితాలపై ఫోకస్ పెట్టాయి. 10 ఫ్రాంచైజీలు ఆటగాళ్ల రిటైన్ పై ఒక ఒక అంచనాకు వచ్చాయి. రాజస్థాన్ రాయల్స్ ఏకంగా తమ కెప్టెన్ సంజు శాంసన్ ట్రేడింగ్ ద్వారా రిలీజ్ చేయడానికి అంగీకరించినట్టు తెలుస్తోంది. ట్రేడింగ్ ద్వారా సంజు శాంసన్ చెన్నై సూపర్ కింగ్స్ చేరనున్నట్టు దాదాపు కన్ఫర్మ్ అయింది. త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. శాంసన్ లేకపోతే రాజస్థాన్ కెప్టెన్ అనే ప్రశ్న తెలెత్తుతుంది. రాజస్థాన్ కెప్టెన్సీ రేస్ లో ఇప్పుడు ముగ్గురున్నారు. సంజు శాంసన్ లేకపోవడంతో రాజస్థాన్ జట్టు పగ్గాలు రియాన్ పరాగ్ కు అప్పగించే అవకాశాలు లేకపోలేదు. గతే సీజన్ లో శాంసన్ గాయపడినప్పుడు అతని గైర్హాజరీలో పరాగ్ రాజస్థాన్ జట్టును నడిపించాడు. పరాగ్ 8 మ్యాచ్ ల్లో కెప్టెన్సీ చేస్తే రెండు మ్యాచ్ ల్లో మాత్రమే జట్టు విజయం సాధించింది. ఐపీఎల్ 2026 సీజన్ లో కెప్టెన్సీ రేస్ లో ఉన్నపటికీ అతని బ్యాడ్ ట్రాక్ రికార్డ్ తో రాజస్థాన్ పరాగ్ కు సారధ్య బాధ్యతలు అప్పగించే అవకాశాలు చాలా తక్కువగా కనిపిస్తున్నాయి. తక్కువ వయసు కావడంతో కెప్టెన్సీ భారం తన బ్యాటింగ్ మీద పడకూదడదని యాజమాన్యం భావిస్తున్నట్టు సమాచారం. రాజస్థాన్ జట్టులో యశస్వి జైశ్వాల్ టీమిండియా స్టార్ ప్లేయర్. అతను రాజస్థాన్ జట్టుకు భవిష్యత్ కూడా. జైశ్వాల్ కూడా కెప్టెన్సీ రేస్ లో ఉన్నాడు. అయితే ఇప్పటివరకు జైశ్వాల్ కు కెప్టెన్సీ చేసిన అనుభవం లేదు. ఐపీఎల్ లాంటి బిగ్ టోర్నీల్లో ఒత్తిడి తట్టుకొని జట్టును ముందుకు తీసుకెళ్లడం సామాన్యమైన విషయం కాదు. జైశ్వాల్ కు కెప్టెన్సీ అప్పగిస్తే ఆ ప్రభావం తన బ్యాటింగ్ పై పడొచ్చు. దీంతో జైశ్వాల్ రేస్ లో ఉన్నప్పటికీ అనుభవం లేకపోవడంతో అతనికి ఇంత పెద్ద బాధ్యతలు అప్పగించే అవకావం లేనట్టు అర్థమవుతోంది. 2020లో అరంగేట్రం చేసినప్పటి నుండి.. జైస్వాల్ రాజస్థాన్ తరపున 34.38 యావరేజ్.. 152.85 స్ట్రైక్ రేట్‌తో 2166 పరుగులు చేశాడు.

రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ గా అయ్యే అవకాశాలు ఎక్కువగా ఆటగాడు వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్. రూ. 20 లక్షలతో రాజస్థాన్ జట్టులోకి వచ్చిన జురెల్.. గత సీజన్ లో మెగా ఆక్షన్ కు ముందు ఈ వికెట్ కీపర్ బ్యాటర్ ను రాజస్థాన్ రూ.14 కోట్లకు రిటైన్ చేసుకుంది. తన ధరకు న్యాయం చేస్తూ జురెల్ ఐపీఎల్ 2025 సీజన్ లో అద్భుతంగా రాణించాడు.156.34 స్ట్రైక్ రేట్ తో 333 పరుగులు చేశాడు.అన్నిటికి మించి జురెల్ కు కెప్టెన్సీ అనుభవం ఉంది. 2020 ప్రపంచ కప్‌లో భారత అండర్-19 జట్టుకు జురెల్ వైస్-కెప్టెన్‌గా ఉన్నాడు. ఈ టోర్నీలో టీమిండియా రన్నరప్‌గా నిలిచింది. అంతేకాదు జురెల్ ఉత్తర ప్రదేశ్ టీ20 లీగ్ ఫ్రాంచైజీ గోరఖ్‌పూర్ లయన్స్‌కు కూడా కెప్టెన్‌గా ఉన్నాడు. ఈ ఏడాది ఇండియా %ూ% వైస్-కెప్టెన్‌గా.. దులీప్ ట్రోఫీలో సెంట్రల్ జోన్ కెప్టెన్‌గా నియమితుడయ్యాడు. ప్రస్తుతం సూపర్ ఫామ్ లో ఉన్న జురెల్.. వికెట్ కీపింగ్ అద్భుతంగా చేయగలడు. వికెట్ కీపర్ కావడంతో రాజస్థాన్ జట్టు జురెల్ ను కెప్టెన్ గా నియమించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

# ఆ నగదు అందకపోతే నిరాశవద్దు: మహిళా జట్టుకు సునీల్ గవాస్కర్ కీలక సందేశం




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచ కప్ గెలిచిన సందర్భంగా ప్రకటించిన నగదు బహుమతులు అందకపోతే నిరాశ చెందవద్దని భారత మహిళా జట్టు సభ్యులకు మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ సందేశం పంపాడు. తమ ప్రమోషన్ కోసం మీ విజయాన్ని వాడుకునే సిగ్గులేని వారి గురించి బాధపడవద్దని సూచించాడు. ఉచిత ప్రచారం పొందడం కోసం అనేక బ్రాండ్లు, కొందరు వ్యక్తులు తప్పుడు ప్రకటనలు చేస్తారని ఆయన తెలిపాడు. 1983లో పురుషుల జట్టు ప్రపంచ కప్ గెలిచినప్పుడు తమకు ఇలాంటి అనుభవమే ఎదురైందని గుర్తు చేసుకున్నాడు.
దక్షిణాఫ్రికాను ఓడించి విశ్వవిజేతగా నిలిచిన మహిళా జట్టుకు ఐసీసీ నుంచి దాదాపు రూ.40 కోట్ల ప్రైజ్ మనీ అందనుంది. బీసీసీఐ రూ.51 కోట్ల నగదు బహుమతిని ప్రకటించగా, ఆయా రాష్ట్రాలు కూడా నజరానాలు ప్రకటించాయి. జట్టులోని స్టార్ క్రికెటర్లతో కొన్ని బ్రాండ్లు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఈ నేపథ్యంలో హామీ ఇచ్చినట్లుగా నగదు అందకపోతే నిరుత్సాహానికి గురికావొద్దని గవాస్కర్ సూచించాడు. "ప్రపంచ కప్ సాధించిన భారత జట్టు అమ్మాయిలకు ఒక హెచ్చరిక. వాగ్దానం చేసిన వాటిలో కొన్ని మీకు అందకపోతే దయచేసి నిరాశపడకండి. భారత్‌లో కొంతమంది ప్రకటనదారులు, బ్రాండ్లు, వ్యక్తులు ఉచితంగా ప్రచారం పొందడానికి మిమ్మల్ని ఉపయోగించుకుంటారు. జట్టును అభినందిస్తూ పూర్తి పేజీ ప్రకటనలు కూడా ఇస్తారు. హోర్డింగ్‌లు పెడతారు. జట్టు, ఆటగాళ్ల వ్యక్తిగత స్పాన్సర్లు కాకుండా మిగిలినవారు తమ బ్రాండ్లను లేదా తమ గురించి ప్రచారం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు తప్ప భారత క్రికెట్‌కు కీర్తిని తెచ్చే వారికి ఏమీ ఇవ్వరు" అని ఆయన పేర్కొన్నాడు.

1983లో ప్రపంచ కప్ గెలిచిన జట్టుకు కూడా చాలా వాగ్దానాలు చేశారని, అప్పట్లో మీడియా కవరేజీ కూడా అంతగా లేదని గుర్తు చేసుకున్నాడు. దాదాపు అవన్నీ ఎప్పుడూ కార్యరూపం దాల్చలేదని తెలిపాడు. ఈ విషయంలో మీడియాను కూడా నిందించలేమని, ఎందుకంటే సిగ్గులేని వ్యక్తులు ఈ అంశాన్ని వినియోగించుకుంటున్నారని గ్రహించకుండా గొప్ప ప్రకటనలంటూ ప్రచారం చేశారని అన్నాడు.

# ఆ హీరోకి ఇప్పటికీ బుజ్జి తమ్ముడే!







బాల్యంలో పిలుపులు ఎంతో ముద్దుగా ఉంటాయి. పెరిగి పెద్ద అయ్యే కొద్ది ఆ పిలుపులు దూరమవుతుంటాయి. కుటుంబంలో కొత్త సభ్యులు యాడ్ అయ్యే కొద్ది వ్యత్యాసాలు పెరుగుతుంటాయి. భర్త, భార్య, పిల్లలు అంటూ కొత్త బంధాలు ఏర్పడుతుంటాయి. దీంతో అన్నదమ్ముల మధ్య దూరం కూడా పెరగడం సహజమే. దీంతో ఇంట్లో చిన్న వాళ్లు కొన్ని రకాల ఆప్యాయతలకు దూరమవుతుంటారు. చిరంజీవికి తమ్ముళ్లు నాగబాబు, పవన్ కళ్యాణ్ అంటే ఎంతో ఇష్టం. ఇంట్లో ఇద్దరు చిన్న వారు కావడంతో? చిరంజీవి వారిద్దర్ని ఎంతో ప్రేమగా చూస్తారు. అన్నయ్యలు అంటే తమ్ముళ్లు అంతే విధేయతతో ఉంటారు. చిన్నప్పుడు వారిపై చూపించే ప్రేమని ఇప్పుడు వాళ్ల తనయులపై చూపిస్తుంటారు. వరుణ్ తేజ్ ని చిరంజీవి ఇప్పటికీ ఎంతో ముద్దు చేస్తుంటారు. తాజాగా అల్లు ఫ్యామిలీ బాండింగ్ ఎలా ఉంటుందన్నది తెలిసింది. బన్నీకి ..శిరీష్ అంటే ఎంత ఇష్టమో చెప్పాల్సిన పనిలేదు. ఇంట్లో అందరికంటే చిన్న వాడు కావడంతో? ఇప్పటికీ ఎంతో ప్రేమిస్తాడు. తనలా తమ్ముడు కూడా పెద్ద స్టార్ అవ్వాలని ఎంతో ఆశ పడ్డాడు. కానీ ఆ కోరిక ఇంకా నెరవేరలేదు. శిరీష్ విషయంలో బన్నీకి అదో అసంతృప్తి అని చాలా సందర్భాల్లో బన్నీ ఓపెన్ అయ్యాడు.తాజాగా శిరీష్ ని బన్నీ ఎలా పిలిచేవారో వెలుగులోకి వచ్చింది. శిరీష్ చిన్నగా ఉన్నసమయంలో బుజ్జి తమ్ముడు అని ఎంతో ప్రేమగా పిలుస్తానన్నారు. శిరీష్ అంటే తనకు ఇప్పటికీ అదే ఇష్టమని..పెరిగి పెద్ద వాడు అయినా? ఇద్దరి మధ్య రిలేషన్ అంతే సాలిడ్ గా ఉందన్నాడు. ఇప్పటికీ తనని బుజ్జి తమ్ముడు అనే ఇంట్లో పిలుస్తానన్నారు.తెలుగు లోగిళ్లలో ఇలాంటి పిలులుపు ఎంతో ఆప్యాయతను తెలియజేస్తుంటాయి. తమకంటే చిన్న వారిని చిన్నా, బిజ్జి, బుజ్జోడు అంటూ సంబోధిస్తుంటారు.%-% దంగల్%-% సినిమాలో సీన్ లో అమీరా?న్ ని కూడా ఓ బాలుడిని ఇలా రారా? బుజ్జోడా? అంటూ పిలుస్తాడు. అప్పట్లో ఆ సంభాషణ తెలుగు ఆడియన్స్ కి ఎంతో కనెక్ట్ అయింది.ఇక అల్లు శిరీష్ త్వరలో వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్న సంగతి తెలిసిందే. నయనికతో కలిసి ఏడడుగులు వేయనున్నాడు. ఈ క్రమంలో ఇరువురి నిశ్చితార్థం ఇటీవల జరిగింది. చాలా కాలంగా పెళ్లి చేసుకోవాలని ఇంట్లో ఒత్తిడి చేస్తున్నా? ఇంతకాలం స్కిప్ కొట్టుకుంటూ వచ్చాడు. తుదిగా వివాహ గడియలు రావడంతో ధాంపత్య జీవితంలోకి రెడీ అవుతున్నాడు. నటుడిగా చివరిగా %-%బడ్డీ%-% సినిమాతో గత ఏడాది ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com